**ప్రభుత్వ బడులు చదివే అదృష్టంగా మారుస్తాం**



3లో

PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

**ఏదులాపురం చైర్‌పర్సన్‌గా మాదిగలకు అవకాశం కల్పించాలి**



3లో

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 50 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- సోమవారం 16 ఫిబ్రవరి 2026






## మా ప్రభుత్వం నుంచి సంక్షేమం

# ఆశించకండి

- ప్రభుత్వ పథకాలు, సాయంపై ఆశ పెట్టుకోవద్దు
- భూముల కోసం దళిత, గిరిజనులు ఎదురుచూడొద్దు
- మీకిచ్చేందుకు ప్రభుత్వం దగ్గర ఎలాంటి భూముల్లేవు
- సేవాలాల్ జయంతి వేడుకల్లో తేల్చిచెప్పిన రేవంత్
- పురపోరు పూర్తవగానే చేతులెత్తేసేలా వ్యాఖ్యలు

**హైదరాబాద్,ఫిబ్రవరి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆరు గ్యారెంటీలు, 420 హామీలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతులెత్తేశారు. పథకాలపై ఆశ పెట్టుకోవద్దని, సంక్షేమ శకం ముగిసిందని చెప్పారు. ప్రభుత్వం సాయం చేస్తుందని దళిత, గిరిజనులు ఎదురుచూడొద్దని కరాకండిగా తేల్చిచెప్పారు. ఉన్నత చదువులు చదువుకోవాలని, అందుకు ఎంతడిగినా సాయం అందిస్తామని వివరించారు. ఆదివారం ఉదయం బంజారాభవన్‌లో ఏర్పాటుచేసిన సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలకు గిరిజన శాఖ మంత్రి లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి ముఖ్యమంత్రి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.'ఒకప్పుడు ఇందిరాగాంధీ హయాంలో సీలింగ్ యాక్ట్ ప్రకారం భూములను తీసుకొని అసైన్‌మెంట్ పట్టాల రూపంలో పంచారు. ఇప్పుడు పంచడానికి ప్రభుత్వం వద్ద భూములు లేవు. దళితులకు, గిరిజను లకు నాది ఒక్కటే సూచన. ఆనాడున్న పరిస్థితుల్లో సంక్షేమం, అభివృద్ధిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక విధానం తీసుకున్నది. కానీ నేడు ఆ శకం ముగిసింది. ఇవ్వాళ భూములు ఇవ్వాలన్నా మిగతా2లో...

### నేడు ఏపీలో పర్యటించనున్న బిల్ గేట్స్



**హైదరాబాద్, 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపక అధినేత బిల్ గేట్స్ సోమవారం ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించను న్నారు. రాష్ట్ర ప్రభుత్వంతో కీలక రంగాల్లో భాగస్వామ్యంపై చర్చించేందుకు ఆయన తన బృందంతో కలిసి ఏపీకి వస్తున్నారు. ఈ పర్య టనలో భాగంగా ఆయన ముఖ్యమంత్రి చం ద్రబాబు, ఉప ముఖ్యమంత్రి మిగతా2లో...


## ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మాన చర్చ మార్చి 9న



**హైదరాబాద్,ఫిబ్రవరి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాపై ప్రతిపక్షం ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై చర్చ, తదుపరి ఓటింగ్ మార్చి 9న జరుగుతుందని, విరామం తర్వాత సభ తిరిగి సమావేశమ వుతుందని కేంద్రపార్లమెంటరీ వ్యవహా రాల మంత్రి కిరణ్ రిజిజు ఆదివారం తెలిపారు. షెడ్యూల్ ప్రకారం.. బడ్జెట్ సెషన్ రెండవ దశ మార్చి 9 నుండి ఏప్రిల్ 2 వరకు కొనసాగుతుందని అన్నారు. పలు ముఖ్యమైన చట్టాలు, క్లిష్టమైన బిల్లులపై పార్లమెంటులో చర్చ, ఆమోదం కోసం సమర్పించనున్నట్లు తెలిపారు. మార్చి 9న లోక్‌సభ తిరిగి ప్రారంభమైన తర్వాత అవిశ్వాస తీర్మానంపై చర్చ మిగతా2లో...

## ఈనెలలోనే రెండు అల్పపీడనాలు..

- నేడు, 19 తర్వాత ఏర్పడే అవకాశం
- 25 నుంచి 28 వరకు వర్షాలు
- వెల్లడించిన వాతావరణ శాఖ



2లో

# రైతులకు ద్రోహమే...

- వ్యవసాయ సార్వభౌమత్వాన్ని రాజీ పడేలా చేస్తుంది
- ఇది అన్నదాతల భవిష్యత్తుకు సంబంధించిన విషయం
- కేంద్రం తీరుపై రాహుల్ తీవ్ర ఆగ్రహం
- అమెరికాతో ట్రేడ్ డీల్‌పై ప్రధానికి ఐదు ప్రశ్నలు



**న్యూఢిల్లీ ఫిబ్రవరి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోన్న తీరుపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. వాణిజ్య ఒప్పందం పేరుతో భారతీయ రైతులు మోసపోవడాన్ని కండ్లారా చూస్తున్నామనీ, దేశ వ్యవసాయ సార్వభౌమత్వాన్ని రాజీ పడేలా చేస్తోందని ఉద్ఘాటించారు. ఇది తాత్కాలిక అంశం కాదనీ, రైతుల భవిష్యత్తుకు సంబంధించిందన్న ఆయన.. ప్రధాని మోడీకి ఐదు ప్రశ్నలు సంధించారు. "డ్రైడ్ డిస్టిల్లర్స్ గ్రెయిన్స్ (డీడీజీ) దిగుమతి చేసుకోవడం అంటే ఏమిటీ? జన్యుమార్పిడి చేసిన (జీఎం) అమెరికన్ మొక్కజొన్న నుంచి తయారైన మిగతా2లో...



## హంగ్ మున్సిపాలిటీల కోసం కాంగ్రెస్ అరాచకం: కేటీఆర్

**హైదరాబాద్,ఫిబ్రవరి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో ఇటీవల ఎన్నికలు జరిగిన మున్సిపాలిటీల్లో హంగ్ ఏర్పడిన 34 చోట్ల అధికారాన్ని చేజిక్కించుకునేందుకు అధికార కాంగ్రెస్ అరాచకాలకు పాల్పడుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. కౌన్సి లర్లను కిడ్నాప్ చేయడం, ప్రలోభ పెట్టడం, ఇళ్లకు పోలీసు లను పంపడం, గూండాలను ఉపయోగించడం వంటి చర్యల కు దిగుతోందని ఆయన విమర్శించారు. ఆదివారం తెలం గాణ భవన్‌లో జరిగిన సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో మిగతా2లో...

## సూపర్8.. పాక్‌పై భారత్ ఎనిమిదో విజయం

- ప్రపంచకప్‌లో అప్రతిహత రికార్డు ఇషాన్ కిషన్ విజృంభణ
- బౌలర్ల సమష్టి ప్రదర్శన టీమ్‌ఇండియాకు సూపర్-8 బెర్తు



టీ20 ప్రపంచకప్‌లో భారత్ దుమ్మురేపింది! ప్రియమైన ప్రత్యర్థి పాకిస్థాన్‌పై బెబ్బులిలా విరుచుకుపడింది. సండే బ్లాక్‌బస్టర్‌లో టీమ్‌ఇండియా పాక్‌ను చిత్తుచిత్తుగా ఓడించింది. మెగాటోర్నీలో తమ అజేయ రికార్డును అప్రతిహతంగా కొనసాగిస్తూ ఏకంగా ఎనిమిదోసారి విజయఢంకా మోగించి..మరో మ్యాచ్ మిగిలుండగానే సూపర్-8 బెర్తు ఖరారు చేసుకుంది. కొలంబో గడ్డ మీద త్రివర్ణ పతాకాన్ని సగర్వంగా రెపరెపలాడించింది. ప్యాకెట్ డైనమైట్ ఇషాన్ కిషన్ ధనాధన్ అర్ధసెంచరీతో చెలరేగిన వేళ పోరాడే స్కోరు అందుకున్న టీమ్‌ఇండియా సమష్టి ప్రదర్శనతో సత్తాచాటింది. పాక్ బౌలర్లను ఉతికిఆరేస్తూ కిషన్ బౌండరీలతో శివతాండవం చేశాడు. బుమ్రా, హార్దిక్ పాక్‌ను ఆదిలోనే దెబ్బతీయగా, అక్షర్, వరుణ్ మిగతా లాంఛనాన్ని పూర్తి చేశారు. వీరి ధాటికి 114 పరుగులకే కుప్పకూలిన పాక్ 61 పరుగుల తేడాతో మట్టికరిచింది. హ్యాట్రిక్ విజయాలతో డిఫెండింగ్ చాంపియన్ భారత్ టాప్ గేర్‌లో దూసుకెళు తుండగా, పాక్ సూపర్-8 ఆశలు మిణుకుమిణుకుమంటున్నాయి.




## ఒక మున్సిపాల్టీ గెలిస్తే దాన్ని లాక్కుంటారా?

**- బీఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కు తప్పదు : కల్వకుంట్ల కవిత**

**హైదరాబాద్,ఫిబ్రవరి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** మున్సిపల్ ఎన్నికల్లో తాము ఒక మున్సిపాల్టీని గెలిస్తే ఆ ఒక్క సీటును కాంగ్రెస్ లాక్కుందని తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు. రాష్ట్రంలో ప్రతిపక్షం, అడిగేవారు ఉండకూడదా? అని ఆమె మిగతా2లో...

## శివనామస్మరణతో మారుమోగుతున్న పుణ్యక్షేత్రాలు..



**హైదరాబాద్,ఫిబ్రవరి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శైవ క్షేత్రాలు భక్తజనసందోహంతో కిక్కిరిసిపోయాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు పవిత్ర నదులు, కోనేర్లలో స్నానాలు ఆచరించి, స్వామివారిని దర్శించుకుంటున్నారు. నంద్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశైలంలో మహాశివరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. స్వామి అమ్మవార్ల ప్రభోత్సవం భక్తులకు కనుల విందుగా నిలిచింది. **శ్రీశైలంలో ప్రభోత్సవం - నందివాహన సేవ:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీశైల క్షేత్రంలోని ప్రధాన వీధిలో గంగాధర మండపం వద్ద అర్చకులు స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రభోత్సవాన్ని ప్రారంభిం చారు. రంగురంగుల పూలు, విద్యుత్ దీపాలతో అలంకరించిన ప్రభపై మిగతా2లో...

## కేరళ సీఎంగా మళ్లీ విజయనే...

- కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత మణిశంకర్ అయ్యర్ ఆశాభావం




2లో

PCW తెలుగు దినపత్రిక

సోమవారం 16 ఫిబ్రవరి 2026

# మా ప్రభుత్వం నుంచి సంక్షేమం ఆశించకండి

(మొదటి పేజీ తరువాయి)

మా దగ్గర అందుబాటులో లేవు. ఇక భూముల గురించి, ప్రభుత్వమిచ్చే సంక్షేమం గురించి ఆలోచించవద్దు. మేం ఏం చేయం, మాకు భూమివ్వండి? చిన్నవ్యాపారాలు చేసుకుంటామనేది వదిలిపెట్టండి. తాత్కాలిక సంక్షేమం గురించి ఆలోచించవద్దు' అంటూ సీఎం రేవంత్‌రెడ్డి తేల్చిచెప్పారు.అయితే గిరిజన బిడ్డలు ఎంతరవరకు చదువుకుంటారో చదువుకోవాలని, అందుకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఉచిత సలహా ఇచ్చారు. ఆ తర్వాత ఉచిత సన్నబియ్యం, ఉచిత బస్సు, సబ్సిడీ విద్యుత్ పథకాలు, యంగ్‌ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ తదితర వాటి గురించి ఏకరువు పెట్టారు. సేవాలాల్ బోధనలు, సామాజిక ఐక్యతకు చేసిన కృషిని కొనియాడారు. తన రాజకీయ ప్రస్థానంలో లంబాడా గిరిజనుల పాత్ర ఎంతో ఉన్నదని, వారి రుణం తీర్చుకునే దిశగా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందని తెలిపారు. ప్రతీ తండాకు బీటీ రోడ్లు, సోలార్ పంప్‌సెట్లు, పాఠశాల భవనాలు, గ్రామ పంచాయతీ భవనాలు, తాగునీరు, విద్యుత్ మౌలిక వసతులను కల్పించాలని ఆదేశాలు జారీ చేశామని వెల్లడించారు.**వచ్చే ఏడాది అచ్చంపేటలో వేడుకలు** రాష్ట్రంలో సంత్ సేవాలాల్ పుణ్యక్షేత్రాన్ని అభివృద్ధి చేసేందుకు అచ్చంపేట అటవీ ప్రాంతంలో 20 ఎకరాలు సేకరించామని, వచ్చే ఏడాది అకడే వేడుకలు నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. సేవాలాల్ భారీ విగ్రహం ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో ఎంపీలు బలరాం నాయక్, ప్రభుత్వ విప్ జాటోత్ రాంచంద్రునాయక్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, మాజీ మంత్రి రవీందర్ నాయక్, గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సబ్యసాచి ఘోష్,అదనపు సంచాలకులు సర్వేశ్వరరెడ్డి, గిరిజన సాంస్కృతిక పరిశోధన శిక్షణ సంస్థ సంచాలకులు వేమూరి సముజ్వల, చీఫ్ ఇంజినీర్ బాలునాయక్, జీసీసీ జీఎం ప్రతాప్‌రెడ్డి, గిరిజన మ్యూజియం క్యురేటర్ ద్యావనపల్లి సత్యనారాయణతో పాటు ఉన్నతాధికారులు, లంబాడా కళాకారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శివనామస్మరణతో మారుమోగుతున్న పుణ్యక్షేత్రాలు..

(మొదటి పేజీ తరువాయి)

ఆదిదంపతులు ఊరేగుతుండగా, భక్తులు శివనామ స్మరణతో పులకించిపోయారు. అనంతరం అక్కమహాదేవి అలంకార మండపంలో శ్రీ భ్రమరాంబా సమేత మల్లికార్జున స్వామివార్లకు నందివాహన సేవను శాస్త్రోక్తంగా నిర్వహించారు. నందివాహనంపై కొలువుదీరిన స్వామివార్లను దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. క్షేత్రంలోని ప్రధాన వీధులన్నీ 'ఓం నమః శివాయ' మంత్రంతో మారుమోగిపోయాయి. భక్తుల సౌకర్యార్థం దేవస్థానం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.**ఏలూరు జిల్లా కైకలూరులో..** కైకలూరు నియోజకవర్గం కలిదిండిలో వెలసిన శ్రీ పాతాళ భోగేశ్వర స్వామి ఆలయం భక్తులతో పోటెత్తింది. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయ కోనేరులో పుణ్యస్నానాలు ఆచరించి, స్వామివారిని దర్శించుకుంటున్నారు. లక్షలాదిగా తరలివచ్చిన భక్తులతో కలిదిండి శివనామస్మరణతో మారుమోగుతోంది. డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, స్థానిక ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తుల జాగారం కోసం దేవస్థానం కమిటీ భారీగా సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసింది. అలాగే, కోనేరు వద్ద భక్తులు తమ పితృదేవతలకు పిండ ప్రదానాలు (పితృతర్పణం) నిర్వహించారు.అనంతపురంలో 18 వేల బాన లింగాలకు అభిషేకం..అనంతపురంలో శివరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. 20 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన శివ మహోత్సవం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఉజ్జయినిలోని నర్మదా నది నుండి సేకరించిన 18,000 బాన లింగాలను ఇక్కడ ప్రతిష్టించారు. భక్తులందరికీ ఈ లింగాలకు అభిషేకం చేసుకునే అరుదైన అవకాశాన్ని కల్పించారు.ఏపీఐఐసీ డైరెక్టర్ చల్లా లక్ష్మీ ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో భక్తులకు బాన లింగంతో పాటు అభిషేకం కిట్‌ను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. అరుణాచలం నుండి తీసుకొచ్చిన శివపార్వతుల ఉత్సవ విగ్రహాలకు రేపు ఉదయం వరకూ కళ్యాణోత్సవం, రుద్ర హోమం వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నారు.**శ్రీ సత్యసాయి జిల్లాలో..** ప్రపంచ ప్రసిద్ధి చెందిన తిమ్మమ్మ మర్రిమాను క్షేత్రంలో శివరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. ఇక్కడ ఉన్న శివాలయంలో భక్తుల జాగారం కోసం ఈశా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరిస్తున్నాయి. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పర్యవేక్షణలో భారీ ఏర్పాట్లు చేశారు. మర్రిమాను నీడలో వేలాది మంది భక్తులు జాగారం చేస్తున్నారు. అన్ని క్షేత్రాల్లోనూ తొక్కిసలాట జరగకుండా వాలంటీర్ వ్యవస్థ, పోలీసులు పటిష్టమైన బందోబస్తు నిర్వహిస్తున్నారు.

# కేరళ సీఎంగా మళ్లీ విజయనే...

**తిరువనంతపురం ఫిబ్రవరి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** కేరళ తదుపరి ముఖ్యమంత్రిగా పినరయి విజయన్ కొనసాగుతారని కేంద్ర మాజీమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మణిశంకర్ అయ్యర్ విశ్వాసం వ్యక్తం చేశారు."విజన్ 2031: డెవలప్‌మెంట్ అండ్ డెమోక్రసీ" అనే అంతర్జాతీయ సెమినార్‌ను ఆదివారం ఇక్కడ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సమక్షంలో పంచాయతీరాజ్ వ్యవస్థను అమలు చేయడంలో కేరళ అగ్రగామి స్థానాన్ని చట్టబద్ధంగా కాపాడుకోవడానికి అవసరమైన సవరణలు ప్రతిపాదించబడుతున్నాయని అయ్యర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. భారతదేశం పట్ల మహాత్మా గాంధీ దార్శనికతను గుర్తుచేసుకుంటూ, పేద పౌరులు కూడా యాజమాన్య భావాన్ని అనుభవించి, దేశ నిర్మాణంలో చురుకుగా పాల్గొనే దేశం గురించి గాంధీజీ కలలు కన్నారని అయ్యర్ అన్నారు.ఈ ఆదర్శం వైపు అత్యంత ప్రశంసనీయమైన పురోగతి కేరళలోని వామపక్షాల పాలనలో సాధించబడిందని ఆయన గుర్తుచేశారు. వికేంద్రీకృత పాలనలో కేరళ సాధించిన విజయాలను అయ్యర్ హైలైట్ చేశారు. కేరళను ప్రజాస్వామ్యంలో దేశం యొక్క ఆచరణాత్మక నాయకుడిగా అభివర్ణించారు. స్థానిక స్వపరిపాలన పట్ల దశాబ్దాలుగా రాజకీయ నిబద్ధత చూపడం ద్వారా కమ్యూనిటీలకు సాధికారత కల్పించడం , సామాజిక ఫలితాలను మెరుగుపరచడం జరిగిందని ఆయన ప్రశంసించారు. కేరళ పనితీరు అనేక సందర్భాల్లో జాతీయ అంచనాలను మించిపోయిందని ఆయన పేర్కొన్నారు. **మణిశంకర్ అయ్యర్ ప్రసంగ పూర్తిపాఠం..** భారతదేశం కోసం తన కల గురించి 1931లో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, మహాత్మా గాంధీ ఇలా అన్నారు. "పేదలు కూడా తమ దేశం అని భావించే భారతదేశం కోసం నేను పని చేస్తాను, దాని నిర్మాణంలో వారికి ప్రభావవంతమైన స్వరం ఉంటుంది." మార్క్సిస్ట్ పార్టీ పాలనలో ఉన్న కేరళ, ఈ ప్రకటిత గాంధీ లక్ష్యం వైపు నిజమైన పురోగతి సాధించిన భారతదేశంలోని ఏకైక రాష్ట్రం అని మణి శంకర్ అయ్యర్ అన్నారు.

అయితే, ఈ సందర్భం జాతీయ ప్రాముఖ్యత కలిగిన రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమం అయినప్పటికీ, కాంగ్రెస్‌కు చెందిన తన సహచరులు హాజరు కాకపోవడం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. సమయ పరిమితిని దృష్టిలో ఉంచుకుని, తాను నేరుగా ప్రధాన సమస్య కు వెళ్తానని ఆయన అన్నారు. మూడు అంచెల పంచాయతీ రాజ్ పాలన సాధనలో కేరళ దేశంలో మొదటి స్థానంలో ఉందని ఆయన పేర్కొన్నారు. మనతో ఇప్పుడు లేని మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఆలోచనలు కేరళలో మరే ఇతర రాష్ట్రంలో కంటే సమర్థవంతంగా అమలు చేయబడ్డాయి.అయితే, అమలులో కేరళ మొదటి స్థానంలో ఉన్నప్పటికీ, చట్టం పరంగా అది రెండవ స్థానంలో ఉందని ఆయన ఎత్తి చూపారు. కేరళకు తన మునుపటి పర్యటనను గుర్తుచేసుకుంటూ, అప్పుడు తాను ఒక నిర్దిష్ట అభ్యర్థన చేశానని చెప్పారు. రమేశ్ కుమార్ కమిటీ నివేదిక ఆధారంగా, కర్నాటక అత్యంత ప్రగతిశీల , ఆధునిక పంచాయతీ రాజ్ చట్టాన్ని రూపొందించింది. దీనిలో కమిటీ సభ్యుడిగా తాను ప్రతిపాదించిన 38 సవరణలను కూడా చేర్చారు. పంచాయతీ రాజ్ మార్గదర్శకుడిగా విస్తృతంగా పరిగణించబడుతున్న నేటి కార్యక్రమంలో పాల్గొన్న వి.కె. రామ చంద్రన్ ఈ రంగంలో నిజమైన "గురువు" అని ఆయన అన్నారు. థామస్ ఐజాక్‌కు క్షమాపణలు చెబుతూ, ఈ రంగంలో రామచంద్రన్ ప్రాధాన్యతను నొక్కి చెప్పారు. కేరళలోని అప్పటి స్థానిక స్వపరిపాలన మంత్రి ఈ సూచనలను అంగీకరించారు . ఆయన సిఫారసు చేసినట్టుగా కర్నాటక , కేరళ రెండింటి నుంచి నిపుణులు కమిటీలో పాల్గొన్నారు.కేరళ తదుపరి ముఖ్యమంత్రిగా పినరయి విజయనే ఉంటారని విశ్వాసం వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రి సమక్షంలో తన విజ్ఞప్తిని మణిశంకర్ అయ్యర్ పునరుద్ఘాటించారు. పంచాయతీ రాజ్‌లో కేరళ నంబర్ వన్ స్థానాన్ని ధృఢంగా భద్రపరచడానికి, కేరళ సొంత అనుభవాలు, థామస్ ఐజాక్ అంతర్దృష్టులు , ఆయన అధ్యక్షత వహించిన ఐదు సంపుటాల నివేదిక ఆధారంగా శాసన సవరణలు తీసుకురావాలని ఆయన రాష్ట్రాన్ని కోరారు. అన్నింటికంటే ముఖ్యంగా, ప్రణాళికా సంఘం పంచాయతీ రాజ్‌ను నిజంగా విశ్వసించిన సమయంలో జిల్లా ప్రణాళికపై వి.కె. రామచంద్రన్ రూపొందించిన నోట్‌కు తగిన పరిశీలన ఇవ్వాలని ఆయన అన్నారు. నేడు దేశంలో పంచాయతీ రాజ్‌ను సమర్థించే స్వరాలు చాలా తక్కువగా ఉన్నాయని ఆయన విచారం వ్యక్తం చేశారు. అందువల్ల ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కు ఆయన నేరుగా విజ్ఞప్తి చేశారు: "సర్, దయచేసి కాంగ్రెస్ వదిలిపెట్టిన లక్ష్యాన్ని చేపట్టండి." అన్నారు. తన ప్రసంగాన్ని ముగిస్తూ.. "ధన్యవాదాలు, కేరళ అభివృద్ధి చెందాలి."అని అన్నారు.

# మేడారం కోవా బన్ వివాదం.. వలీకి అండగా నిలిచిన నారా లోకేష్.. త్వరలోనే కలుస్తానని హామీ

**హైదరాబాద్,ఫిబ్రవరి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** మేడారం జాతరలో చోటుచేసుకున్న కోవా బన్ వివాదంపై ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్ స్పందించాడు. కర్నూలుకు చెందిన చిరువ్యాపారి వలీకి అండగా నిలుస్తూ ఆయన సోషల్ మీడియా వేదికగా ఎమోషనల్ నోట్ పెట్టాడు.అసలేం జరిగిందంటే? మేడారం జాతరలో కర్నూలు జిల్లా వెలుగుగోడు గ్రామానికి చెందిన షేక్ షావలీ అనే వ్యక్తి తన సోదరుడితో కలిసి కేవలం 10 రూపాయలకే కోవా బన్ విక్రయిస్తున్నారు. అయితే, వ్యూస్ మరియు లైక్స్ కోసం కొంతమంది యూట్యూబర్లు (తేజస్వి న్యూస్ ఛానల్) అతనిని చుట్టుముట్టి. ఆ ఆహారంలో ఏదో కలిపారంటూ, అది 'ఫుడ్ జిహాద్' అంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. అంతేకాకుండా.. ఆ ఆహారం సురక్షితమేనని నిరూపించడానికి వలీని అందరి ముందే దానిని తినాలని బలవంతం చేసి వేధించారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో, సామాన్యుల నుంచి రాజకీయ నాయకుల వరకు అందరూ యూట్యూబర్ల తీరును తప్పుబట్టారు.



తాజాగా ఇదే ఘటనపై నారా లోకేష్ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ వలీకి అండగా నిలిచాడు."డియర్ బ్రదర్ వలీ, నీవు ఎదుర్కొన్న ఈ పరిస్థితికి నేను చాలా బాధపడుతున్నాను. ఇలాంటి విభజన రాజకీయాలకు, మతపరమైన వేధింపులకు మన తెలుగు సమాజంలో చోటు లేదు. మనది ఎప్పుడూ సామరస్యం, పరస్పర గౌరవం మరియు సోదరభావంతో విరాజిల్లే సమాజం. త్వరలోనే నేను నిన్ను కలుస్తాను. నీ ఫేమస్ కోవా బన్ రుచి చూడాలని ఎదురుచూ స్తున్నాను. మనం అందరం కలిసి నిలబడదాం అంటూ నారా లోకేష్ రాసుకొచ్చాడు. కేవలం లోకేష్ మాత్రమే కాకుండా టీడీపీ నేతలు పరిటాల శ్రీరామ్, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, తదితరులు ఈ ఘటనపై స్పందించడమే కాకుండా వలీకి అండగా నిలిచారు.

# నేడు ఏపీలో పర్యటించనున్న బిల్ గేట్స్

(మొదటి పేజీ తరువాయి)

పవన్ కల్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్‌లతో సమావేశమవుతారు.ఆదివారం అందిన సమాచారం ప్రకారం, సోమవారం ఉదయం 10 గంటలకు బిల్ గేట్స్ సచివాలయానికి చేరుకుంటారు. ముందుగా రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్‌టీజీఎస్) కేంద్రాన్ని సందర్శించి, పాలనలో సాంకేతికత వినియోగాన్ని పరిశీలిస్తారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఇతర మంత్రులు, అధికారులతో బిల్ గేట్స్ బృందం సమావేశమవుతుంది. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో గేట్స్ ఫౌండేషన్ సహకారంతో ఇప్పటికే అమలవుతున్న ప్రాజెక్టులను మరింతగా విస్తరించడంపై ఈ భేటీలో ప్రధానంగా చర్చిస్తారు.

# ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మాన చర్చ మార్చి 9న

(మొదటి పేజీ తరువాయి)

ఉంటుందని, పార్లమెంట్ నిబంధనల ప్రకారం తీర్మానంపై మొదటి రోజే చర్చ చేపట్టాలని అన్నారు. చర్చతోపాటు ఓటింగ్ నిర్వహిస్తామని అన్నారు. ప్రతిపక్షం సభ పనిచేసేందుకు అనుమతించకపోతే గిలెటిన్‌ను ప్రవేశపెడతామని, దాంతో వారికే నష్టమని అన్నారు. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై చర్చ సమయంలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీని మాట్లాడేందుకు అనుమతించకపోవడంతో స్పీకర్ ఓం బిర్లాకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే.

# ఈనెలలోనే రెండు అల్పపీడనాలు..

**హైదరాబాద్,ఫిబ్రవరి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆగ్నేయ బంగాళాఖాతం లో ఉపరితల ఆవర్తనం కొనసాగుతున్నదని, దక్షిణ బంగాళాఖాతంలో సోమవారం అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నదని వాతావరణ శాఖ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది. దీని ప్రభావంతో తమిళనాడు, శ్రీలంకలో వర్షా లు కురుస్తాయని పేర్కొన్నది. తెలంగాణ, ఏపీపై ప్రభావం అంతగా ఉండకపోవచ్చని వెల్లడించింది. ఈ నెల19 నుంచి బంగాళాఖాతంలో వాతావరణ మార్పులు ఉంటాయని తెలిపింది. మొ దట ఉపరితల ఆవర్తనం ఏర్పడి, ఆ తర్వాత అల్పపీడనంగా మారే పరిస్థితులు కనిపిస్తున్నాయని వివరించింది.దీంతో తెలుగు రాష్ట్రాల్లోని కొన్ని ప్రాం తాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకా శం ఉన్నదని పేర్కొన్నది. ముఖ్యంగా 25 నుంచి 28 వరకు తెలంగాణలో వర్షాలు కురిసే సూచనలున్నాయని తెలిపింది. మరోవైపు చలి తీవ్రత తగ్గడంతో రాష్ట్రంలో పగటి ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయని, దాదాపు అన్ని జిల్లాల్లో 30 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదైయ్యాయని వెల్లడించింది. నెలా ఖరుకు గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరే అవకాశాలుంటాయని పేర్కొన్నది.

# రైతులకు ద్రోహమే...

(మొదటి పేజీ తరువాయి)

దాణాను భారతీయ పశువులకు తినిపించడం కాదా? ఇది మన పాల ఉత్పత్తి అమెరికా వ్యవసాయ పరిశ్రమపై ఆధారపడేలా చేయదా? జన్యుమార్పిడి చేసిన సోయాబీన్ ఆయిల్‌ను అనుమతిస్తే.. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్తాన్‌లతోపాటు దేశవ్యాప్తంగా ఉన్న సోయాబీన్ రైతులపై ప్రభావం పడదా? మీరు చెబుతున్న ఆ 'అదనపు ఉత్పత్తులు' అంటే ఏమిటీ..? కాలక్రమేణా పప్పుధాన్యాలతోపాటు ఇతర అమెరికన్ పంటల దిగుమతులకు ద్వారాలు తెరవడమేనా? వాణిజ్యేతర అడ్డంకులను తొలగించడం అంటే ఏమిటీ? జన్యుమార్పిడి పంటలపై తన వైఖరిని మార్చడం, ధాన్యం సేకరణను తగ్గించడం, కనీస మద్దతు ధర లేదా బోనస్‌లను తగ్గించడంపై భవిష్యత్తులో భారత్ ఒత్తిడిని ఎదుర్కోనుందా? ఒకసారి ద్వారాలు తెరిచిన తర్వాత వీటిలో మరిన్ని పంటలను చేర్చకుండా ఎలా ఆపగలం? వీటికి ఏమైనా రక్షణ చర్యలు ఉన్నాయా? లేదా ఇలాగే ప్రతి ఒప్పందంలో మరిన్ని పంటలను ఈ జాబితాలో చేరుస్తారా?" అని రాహుల్ గాంధీ కేంద్రాన్ని ప్రశ్నించారు. భారత వ్యవసాయ రంగంపై మరో దేశం పట్టును సాధించేందుకు అనుమతి ఇస్తున్నామా? అని ఈ సందర్భంగా అనుమానం వ్యక్తం చేశారు.

# హంగ్ మున్సిపాలిటీల కోసం కాంగ్రెస్ అరాచకం: కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొన్న అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. సోమవారం మున్సిపల్ ఛైర్‌పర్సన్లు, మేయర్ల ఎన్నిక జరగనున్న నేపథ్యంలో కాంగ్రెస్ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని మండిపడ్డారు.

# ఒక మున్సిపాల్టీ గెలిస్తే దాన్ని లాక్కుంటారా?

(మొదటి పేజీ తరువాయి)

ప్రశ్నించారు. అలాంటి వెగటు రాజకీయాలు చేసే బీఆర్ఎస్ అధికారం కోల్పోయిందనీ, ఆ బాటలో వెళితే ప్రజలు కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెబుతారని ఆమె హెచ్చరించారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో నిర్వహించిన సంత్ సేవాలాల్ 287 జయంతి వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ జీవో 33 ప్రకారం బంజారాలకు రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సంత్ సేవాలాల్ జీవితాన్ని పాఠ్యాంశంగా దేశ వ్యాప్తంగా పుస్తకాల్లో పెట్టాలనీ, గోర్ భోళి భాషను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్ లో చేర్చాలని ఆమె కోరారు.గ్రామ పంచాయితీలుగా మారిన తండాల్లో సరైన వసతుల కల్పనకు రూ.25 లక్షలు ఇవ్వాలని ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు. 2011 జనాభా లెక్కల ప్రకారం జీహెచ్ఎంసీలో బంజారాలకు 5 సీట్లు అనడంలో హేతుబద్ధత లేదని ఆమె కొట్టిపారేశారు. బంజారాలకు, ఆదివాసీలకు మధ్య ఘర్షణ పెట్టేలా ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నారని కవిత విమర్శించారు. ఆ రెండు వర్గాల హక్కుల కోసం తాము పోరాడుతున్నామని ఆమె తెలిపారు. రెండేండ్లలో జరిగిన అడ్మిషన్లు, ప్రమోషన్లు, ఉద్యోగ నియామకాల్లో గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ అమలుపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో సేవాలాల్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కవిత కోరారు. సేవాలాల్ ఆధ్యాత్మిక గురువు మాత్రమే కాదనీ, ఇహలోకం ఎలా జీవించాలో బోధించారని ఆమె గుర్తుచేశారు. సేవాలాల్ పేరుతో, ఆదివాసీల పేరుతో, ఎరుకల తెగ పేరుతో ఏర్పాటు చేస్తామన్న మూడు కార్పొరేషన్లను వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ వేడుకల్లో బంజారా ఆధ్యాత్మిక గురువులు పలువురు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల కోసం పోరాటం: కేటీఆర్

**హైదరాబాద్,ఫిబ్రవరి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** సింగరేణి కార్మికుల ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ సింగరేణిలో జరుగుతున్న దోపిడీని అడ్డుకోవడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. సింగరేణి కార్మికుల ప్రయోజనాల దృష్ట్యా కొత్తగూడెంలో బీఆర్ఎస్ తన మద్దతు సీపీఐకి ప్రకటించిందని తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ రెండూ కలిసి సింగరేణి దోపిడీలో భాగస్వాములై సంస్థను నష్టపరిచే విధంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. సీపీఐ కాంగ్రెస్ ఇప్పటికే అలయన్స్ లో ఉన్నాయనీ, కొత్తగూడెంలో మేయర్ పదవి పంచుకోవడంలో ఆశ్చర్యమేమీ లేదన్నారు. ఏఐటీయూసీ ఈ పొత్తును ఎందుకు అంగీకరించిందో తెలియదన్నారు. దాని వెనుక ఏ ఒత్తిళ్లు పని చేశాయో తాను చెప్పలేనని వ్యాఖ్యానించారు.అయితే ఎవరు కలిసి వచ్చినా, కలిసి రాకపోయినా సింగరేణి సంస్థ ప్రయోజనాలు, కార్మికుల హక్కుల కోసం గతంలో ఎట్లా పోరాడామో భవిష్యత్తులో కూడా అలాగే పోరాడుతామని కేటీఆర్ స్పష్టం చేశారు.

# ప్రభుత్వ బడులు చదివే అదృష్టంగా మారుస్తాం: మల్లు భట్టి విక్రమార్క





**మధిర, ప్రతినిధి ఫిబ్రవరి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలలో చదవడం మా అదృష్టంగా విద్యార్థులు గర్వంగా చెప్పుకునేలా విద్యా వ్యవస్థను తీర్చిదిద్దుతాం అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా మధిరలోని తేళ్ల వసంతయ్య స్మారక (టీవీఎస్) ప్రభుత్వ ఉన్నత పాఠశాల 48వ పూర్వ విద్యార్థుల వార్షిక సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ప్రభుత్వం విద్యా రంగంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తోందని తెలిపారు. బడ్జెట్‌లో విద్యకు పెద్దపీట వేస్తూ పాఠశాలల పునర్నిర్మాణం, ఆధునిక తరగతి గదులు, డిజిటల్ బోధన, తాగునీరు, లైబ్రరీలు, బాలికలకు ప్రత్యేక వసతులు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు భారీగా నిధులు కేటాయిస్తున్నామని వెల్లడించారు. తెలంగాణ విద్యార్థులు ప్రపంచంతో పోటీపడేలా రాష్ట్రవ్యాప్తంగా 100 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణాలను వేగంగా పూర్తి చేస్తున్నామని తెలిపారు. నాణ్యమైన విద్య ద్వారానే సమాజంలో సార్థకమైన మార్పు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులకు పిలుపునిస్తూ, మీ ఎదుగుదలకు బాటలు వేసిన పాఠశాలకు, సమాజానికి తిరిగి ఏమి అందించగలరో ఆలోచించాలి అన్నారు. తమ అనుభవాలను పుస్తకరూపంలో తీసుకువచ్చి కొత్త తరానికి స్ఫూర్తినివ్వాలని సూచించారు. విద్యార్థులను భావి భారత మార్గదర్శకులుగా తీర్చిదిద్దే బాధ్యత గురువులపై ఉందని, ఉపాధ్యాయులు కేవలం పాఠ్యాంశాలు మాత్రమే కాకుండా విలువలు, సంస్కారం, విజ్ఞతను కూడా బోధించాలన్నారు. పాఠశాల దశలోనే నైతిక పునాదులు బలంగా పడితేనే సమాజానికి వెలుగునిచ్చే నాయకులుతయారవుతారని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# ప్రజల హృదయాలు గెలుచుకున్న వారే నిజమైన నాయకులు పదవులు కేవలం 'తోకలు' మాత్రమే: మల్లు భట్టి విక్రమార్క

## సమిష్టి నిర్ణయాలతోనే మధిర అభివృద్ధి చైర్మన్ పేరును ప్రకటించనున్న కొండా సురేఖ విప్‌గా కోన ధని కుమార్ నియామకం





**మధిర, ప్రతినిధి ఫిబ్రవరి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుని, వారి కష్టసుఖాల్లో తోడుండే వారే నిజమైన నాయకులుగా గుర్తింపు పొందుతారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఆదివారం మధిరలోని తన క్యాంపు కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ కౌన్సిలర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. రాజకీయాల్లో పదవులు శాశ్వతం కావు. అవి కేవలం తోకల వంటివి మాత్రమే. ప్రజల హృదయాలను గెలుచుకోవడమే అసలైన నాయకత్వం అని భట్టి పేర్కొన్నారు. తమను నమ్మి ఓటు వేసిన ప్రజలకు ప్రతి క్షణం అందుబాటులో ఉండి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. 'మా నాయకుడు ఉన్నాడు' అనే భరోసా ప్రజల్లో కలిగినప్పుడే ప్రజాప్రతినిధి విజయవంతుడవుతాడని అన్నారు. మధిర పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు చైర్మన్, కౌన్సిలర్లు అందరూ సమన్వయంతో పనిచేయాలని కోరారు. వ్యక్తిగత నిర్ణయాలకు తావులేకుండా, పట్టణ ప్రయోజనాలే పరమావధిగా సమిష్టి నిర్ణయాలు తీసుకోవాలని స్పష్టం చేశారు. మున్సిపల్ చైర్మన్ ఎంపికపై స్పందిస్తూ, పార్టీ అధిష్టానం నిర్ణయమే శిరోధార్యమని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జ్ మంత్రి కొండా సురేఖ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి పేరును అధికారికంగా ప్రకటిస్తారని వెల్లడించారు. అర్హత, విధేయత ఆధారంగానే అభ్యర్థి ఎంపిక ఉంటుందని హామీ ఇచ్చారు. మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల సందర్భంలో పార్టీ నిర్ణయాలను అమలు చేయడం, కౌన్సిలర్లకు మార్గనిర్దేశం చేయడం కోసం కోన ధని కుమార్‌ను విప్‌గా నియమిస్తున్నట్లు భట్టి ప్రకటించారు. గెలిచిన కౌన్సిలర్లను అభినందిస్తూ, విజయంలో కీలక పాత్ర పోషించిన కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

# దేవుడైన కనిపిస్తాడు... కానీ రైతు బోనస్ మాత్రం పడటం లేదు!

## రూ.500 కోసం శివాలయాల్లో మొక్కుకుంటున్న ములుగు రైతులు

## ధాన్యం అమ్మి 5 నెలలు బోనస్ డబ్బులు కనిపించని దుస్థితి

**ములుగు,ఫిబ్రవరి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** దేవుడు కనిపిస్తాడో లేదో తెలియదు గానీ,ములుగు జిల్లా రైతులకు రావాల్సిన వడ్ల బోనస్ మాత్రం ఇప్పటివరకు పడటం లేదు.సన్న ధాన్యం అమ్మి ఐదు నెలలు దాటిపోయినా క్వింటాల్‌కు రూ.500 బోనస్‌రైతుల ఖాతాల్లో జమ కాకపోవడంతో ,రైతులు శివాలయాల్లో మొక్కులు కట్టుకుంటూ "మా డబ్బులు పడాలన్నా దేవుడే దిక్కా?"అనే స్థితికి చేరుకున్నారు.బోనస్ ప్రకటనతో సాగు బోనస్ అమలులో శూన్యంప్రభుత్వ ప్రకటనను నమ్మి ఈసారిపెద్ద ఎత్తున సన్న ధాన్యం సాగు చేసిన రైతులు, ఇప్పుడు బోనస్ రాకతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఏప్రిల్ చివరి నుంచి యాసంగి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభమైజూన్ నాటికి పూర్తయ్యాయి.కానీ ధాన్యం తీసుకున్న ప్రభుత్వం బోనస్ మాత్రం ఇవ్వలేదు.33,776 టన్నుల సన్న వడ్లు రైతులకు మాత్రం శూన్య హామీ ములుగు జిల్లా వ్యాప్తంగాములుగు, వెంకటా పూర్, గోవిందరావు పేట, తాడ్వాయి, ఏటూరునాగారం, మంగపేట, వెంకటా పురం, కన్నాయిగూడెం, మల్లంపల్లి మండలాల పరిధిలోరబీ సీజన్‌లో మొత్తం 33,776 టన్నుల సన్న ధాన్యాన్ని ప్రభుత్వం సేకరించింది.అంత భారీగా కొనుగోళ్లు జరిగినా, రైతులకు రావాల్సిన బోనస్ మాత్రం ఇప్పటికీ రూపాయి కూడా పడలేదు.11,379 మంది రైతులు రూ.30 కోట్ల బకాయిములుగు జిల్లాలోని11,379 మంది రైతులకు దాదాపు రూ.30 కోట్ల బోనస్ డబ్బులు ప్రభుత్వం చెల్లించాల్సి ఉంది.అప్పులు తీర్చాలి, కొత్త పంట పెట్టుబడులు పెట్టాలి అనుకున్న రైతులు,ఇప్పుడు బోనస్ రాక తీవ్ర సంక్షోభంలో చిక్కుకున్నారు.శివాలయాల్లో మొక్కులు రైతుల ఆర్తనాదంబోనస్ డబ్బుల కోసం అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోవడంతో,రైతులు శివాలయాల్లో మొక్కులు కట్టుకుంటూ"దేవుడైన కనిపిస్తాడు కానీ మా బోనస్ మాత్రం పడటం లేదు"అంటూ వేదన వ్యక్తం చేస్తున్నారు.'ఓడ ఎక్కినంగా ఓడ మల్లయ్య ఓడ దినంక బోడి మల్లయ్య' అధికారులను అడిగితే" సమాచారం లేదు"అనే సమాధానం తప్ప ఇంకేమీ లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.రైతుల మాటల్లో "ఓడ ఎక్కినంగా ఓడ మల్లయ్యడ ఓడ దినంక బోడి మల్లయ్య"అన్నట్టుగా తయారైంది మా పరిస్థితి అంటున్నారు.తక్షణమే బోనస్ చెల్లించాలి లేకపోతే ఉద్యమంబోనస్ డబ్బులను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయకపోతేఆందోళన కార్యక్రమాలు, ఉద్యమాలు చేపడతామని రైతులు స్పష్టంగా హెచ్చరిస్తున్నారు. రూ.500 బోనస్‌ను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

# ఏదులాపురం చైర్‌పర్సన్‌గా మాదిగలకు అవకాశం కల్పించాలి

## - మంత్రి పొంగులేటికి 'జాంబవవారసులం మాదిగ సేవా సమితి' విజ్ఞప్తి



**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఏదులాపురం మున్సిపాలిటీ చైర్ పర్సన్ గా మాదిగలకు అవకాశం ఇవ్వాలని 'జాంబవవారసులం మాదిగ సేవా సమితి' ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో మాదిగలు అత్యధికంగా ఉంటూ కాంగ్రెస్ పార్టీకి మొదటి నుండీ వెన్నంటి ఉంటున్నారన్నారు. నాటి నుండి పాలేరు నియోజకవర్గంలో రాంరెడ్డి వెంకటరెడ్డి మొదలుకొని నేటి వరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటూ వస్తున్నారు కానీ పాలకులు మాదిగలకు మొండిచేయి చూపిస్తూ వస్తున్నారని, ఇప్పుడు ఏదులాపురం మున్సిపాలిటీలో కౌన్సిలర్లుగా ఎక్కువ సీట్లు గెలుచుకున్న మాదిగలకు చైర్ పర్సన్ గా అవకాశం కల్పించి మాదిగలకు న్యాయం చేయాలని 'మాదిగ సేవా సంఘం' అధ్యక్షుడు పేరెల్లి శ్రీను ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి విన్నవించిన వెంటనే సానుకూలంగా స్పందించారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మరికంటి కన్నారావు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కందుల బాబు మాదిగ, గాజుల కృష్ణారావు, సంఘ సభ్యులు నెమలి కిషోర్, మాతంగి అనిల్, గద్దల నాగరాజు, పల్లెపొంగు కృష్ణ, కొల్లి విద్యానగర్, మంచాల సతీష్, మొగలూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలంలో కరెంటు కొరత మొక్కజొన్న రైతుల ఆవేదన





**ములుగు జిల్లా,ఫిబ్రవరి 15(పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలంతో పాటు కన్నాయిగూడెం, తాడ్వాయి, మంగపేట మండలాల పరిధిలో తీవ్ర కరెంటు కొరత నెలకొంది. వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ సరఫరా సకాలంలో అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.సబ్ స్టేషన్ అధికారులు చెప్పిన సమయానికి కరెంటు ఇవ్వకుండా గంటల తరబడి ఆలస్యం చేయడం, అలాగే నిర్ణీత సమయానికి ముందే విద్యుత్ సరఫరా నిలిపివేయడం వల్ల సాగునీటి సమస్య తీవ్రంగా మారిందని రైతులు వాపోతున్నారు. కూలీ మనుషులను పెట్టుకుని సాగు పనులు చేస్తున్న రైతులు, కరెంటు ముందే పోవడం వల్ల భారీ ఆర్థిక నష్టం ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం మొక్కజొన్న కీలక దశలో ఉండటంతో పంటకు సరిపడా నీరు అత్యవసరం. అయితే కరెంటు కొరత కారణంగా సాగునీరు అందక మొక్కజొన్న పొత్తులు సరిగ్గా ఎదగకపోవడం, గింజలు సరిగా ఎక్కకపోవడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయని రైతులు తెలిపారు. దీని వల్ల దిగుబడి తీవ్రంగా తగ్గే ప్రమాదం ఉందని వారు ఆందోళన చెందుతున్నారు.కరెంటు కొరత ఒకవైపు, సాగునీటి కొరత మరోవైపు రైతులు పరస్పరం గొడవలకు దిగే పరిస్థితి ఏర్పడిందని స్థానికులు చెబుతున్నారు. ఒక ఊరికి విద్యుత్ వస్తే మరో ఊరికి సరఫరా నిలిచిపోవడం వల్ల పరిస్థితి మరింత దిగజారిందని పేర్కొంటున్నారు.ఈ సమస్య ప్రధానంగా ఏటూరు నాగారం మండలంతో పాటు కన్నాయిగూడెం, తాడ్వాయి, మంగపేట మండలాల పరిధిలోని రాజపేట, చుంచుపల్లి, రొయ్యూరు, శంకరాజుపల్లి, కంతనపల్లి, చలువ, అడవి గణపూర్, చిన్నబోయినపల్లి, కొండాయి, దొడ్ల, మల్యాల, ఐలాపూర్, గోబెల్లి, శివపూర్, కమలాపూర్, వెంకటాపూర్, రామునిగూ డెం, రామ్ నగర్, పక్కాపూర్, లంబాడి తండా, రామనగర్ తదితర గ్రామాల్లో తీవ్రంగా కనిపిస్తో ంది. గతంలో "రైతే రాజు" అనే నినాదం వినిపించిందని, కానీ ప్రస్తుతం అదే రైతు తీవ్ర కష్టాల్లో చిక్కుకున్నాడని రైతులు వాపోతున్నారు. సబ్ స్టేషన్ అధికారులు వెంటనే స్పందించి మొక్కజొన్న సీజన్ దృష్ట్యా టైం టు టైం నిరంతర విద్యుత్ సరఫరా అందించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# కరీంనగర్ కమిషనరేట్‌లో సెక్షన్ 144 అమలు

## ● మున్సిపల్ పరోక్ష ఎన్నికల నేపథ్యంలో పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు



**కరీంనగర్ టౌన్ ఫిబ్రవరి 15(పిసిడబ్ల్యూ న్యూస్):** మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ మరియు మున్సిపాలిటీల ఛైర్మన్, వైస్ ఛైర్మన్ పరోక్ష ఎన్నికల సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 163 దీభీూా (గతంలో సెక్షన్ 144) అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఫిబ్రవరి 16న జరగనున్న పరోక్ష ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు కమిషనర్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమికూడటంపై నిషేధంఈ ఉత్తర్వుల ప్రకారం కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు చొప్పదండి, హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీల పరిధిలో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమికూడటం నిషేధించబడింది.అమలు సమయంఈ నిషేధాజ్ఞలు ఫిబ్రవరి 16 ఉదయం 6 గంటల నుండి ఫిబ్రవరి 17 ఉదయం 6 గంటల వరకు అమల్లో ఉంటాయని అధికారులు తెలిపారు. అనుమతి తప్పనిసరిఏదైనా సమావేశాలు, ర్యాలీలు నిర్వహించాలంటే సంబంధిత అధికారుల నుండి ముందస్తు అనుమతి తీసుకోవడం తప్పనిసరి. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. మినహాయింపులు ఈ ఉత్తర్వుల నుండి కింది వారికి మినహాయింపు ఉంటుంది: విధి నిర్వహణలో ఉన్న పోలీసులు, సైనిక సిబ్బంది, హోంగార్డులుఅంత్యక్రియల ఊరేగింపులుపరీక్షలకు హాజరయ్యే విద్యార్థులువైద్య మరియు అత్యవసర సేవలుఅధికారుల ప్రత్యేక అనుమతి పొందిన వ్యక్తులు లేదా బృందాలు మున్సిపల్ పరోక్ష ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా ముగిసేందుకు ప్రజలు, ప్రజా ప్రతినిధులు పోలీసు యంత్రాంగానికి సహకరించాలని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం విజ్ఞప్తి చేశారు.

# నేడు ప్రజావాణి కార్యక్రమం రద్దు: కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్ జిల్లా ఫిబ్రవరి15(పిసిడబ్ల్యూ న్యూస్):** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా కార్పోరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలతో పాటు ఎన్నికల కోడ్ అమలు నేపథ్యంలో కలెక్టరేట్ లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు (స్త్రతీవవజవఅఎవ ఝఎ )చేసినట్లు కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. అధికారులు అందరూ ఎన్నికల విధుల్లో ఉన్నందున ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజలు గమనించాలని కలెక్టర్ కోరారు.

# తండ్రి ప్రేమకు దూరం.! తండ్రి లాలన కరువు.!

● అనాథలైన ముగ్గురు చిన్నారులు..!



**హనుమకొండ,ఫిబ్రవరి 15(పిసిడబ్ల్యూ న్యూస్):** రోడ్డు ప్రమాదంలో తండ్రిని కోల్పోయిన ముగ్గురు చిన్నారులు అనాథలుగా మారారు.వంగపహాడ్ గ్రామానికి చెందిన ముస్కు తరుణ్ మార్చి 21, 2025 రోజున రాత్రి తన పని ముగించు కొని రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి స్థానికంగా ఉన్న ఎన్ఎస్ఆర్, అపోలో హాస్పిటల్ లో ఆరు నెలలుగా చికిత్స తీసుకొని తర్వాత వరంగల్ ప్రభుత్వ గాంధీ ఆసుపత్రిలో మూడు నెలలుగా చికిత్స పొందుతూ గత అక్టోబర్ 10వ తేదీన మృతి చెందాడు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. తండ్రి మృతితో ముగ్గురు పిల్లలు అనాథలుగా మారారు. తండ్రి మృతితో పిల్లల ఆవేదనకు అంతే లేకుండా పోయింది. స్థానికంగా ఉన్న ప్రజలు జరిగిన ఘటనపై బోరున విలపించారు. భార్య ముస్కు ఝాన్సీ, పిల్లలు అద్విక, ఇషికా, శ్రేష్ఠ ఉన్నారు.

## బర్డ్ ఫ్లూ సోకిన ప్రాంతాలను పర్యవేక్షించిన ఎస్పీ డీసీ జాయింట్ డైరెక్టర్ ప్రవీణ్

- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**అన్నమయ్య జిల్లా: పుంగనూరు: ఫిబ్రవరి 15 (ఆంధ్రప్రదేశ్ :పి సి డబ్ల్యూ న్యూస్):** సదుం మండలంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీడీసీ జాయింట్ డైరెక్టర్ ప్రవీణ్ కోరారు. గత వారం రోజులుగా సదుం మండలంలోని పుట్టవారి పల్లి, అమ్మగారిపల్లి, కంభంవారి పల్లె ప్రాంతాలలోని కోళ్ల ఫారాలలో కోళ్లకు బర్డ్ ఫ్లూ వ్యాధి సోకి వేల సంఖ్యలో కోళ్లు మృతి చెందిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ప్రజలను అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు. బర్డ్ ఫ్లూ సోకిన ప్రాంతాలను ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షించి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆదివారం ఉదయం ఎస్పీడీసీ జాయిన్ డైరెక్టర్ ప్రవీణ్ ఈ ప్రాంతాలను పర్యవేక్షించారు. గ్రామాలలో ప్రజల ప్రమాదంగా ఉండాలని ఆయన సూచించారు. అస్వస్థత గురైన ప్రజల వివరాలను అధికారులు ఎప్పటికప్పుడు సేకరించాలని ఆయన కోరారు.

## కుక్కల దాడిలో చుక్కల జింక మృతి



**అన్నమయ్య జిల్లా: పుంగనూరు: ఫిబ్రవరి 15 (ఆంధ్రప్రదేశ్: పి సి డబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** కుక్కల దాడిలో చుక్కల జింక మృతి చెందిన ఘటన ఆదివారం చౌడేపల్లి మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని దిగువపల్లి పంచాయతీ కొలింపల్లిలో ఆదివారం తెల్లవారుజామున రెండు గంటల ప్రాంతంలో చుక్కల జింకపై కుక్కలు దడిచేశాయి. గ్రామంలో కుక్కల అరుపులు ఎక్కువగా వినపడడంతో అనుమానం వచ్చి కొందరు గ్రామస్తులు బయటికి వచ్చి చూడగా జింకపై ముకుముడిగా కుక్కలు దాడి చేస్తున్నట్లు వారు గమనించారు. గ్రామస్తులు కుక్కల నుంచి జింకను కాపాడే ప్రయత్నం చేశారు. అయితే అప్పటికే చుక్కల జింక మృతి చెందిందని గ్రామస్తులు గమనించి విషయాన్ని పుంగనూరు ఫారెస్ట్ అధికారులకు సమాచారం తెలిపారు. వెంటనే స్పందించిన ఎఫ్ఆర్ఓ శ్రీరాములు ఘటన స్థలానికి చేరుకున్నారు. మృతి చెందిన చుక్కల జింకకు పశు వైద్యాధికారి ఆధ్వర్యంలో పోస్టుమార్టం నిర్వహించి జింకను ఖననం చేశారు.

# సొంత గూటికి చేరుకున్న 59వ డివిజన్ కార్పొరేటర్ మాజీద్ హుస్సేన్

● కండువా కప్పి ఎంఐఎంలోకి ఆహ్వానించిన అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ



**కరీంనగర్ టౌన్ ఫిబ్రవరి15(పిసిడబ్ల్యూ న్యూస్):** ఏఎంఐఎం పార్టీ అధినేత హైదరాబాద్ పార్లమెంట్ సభ్యుడు బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ సమక్షంలో కరీంనగర్ ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ నేతృత్వంలో 59 వ డివిజన్ కార్పొరేటర్ మజీద్ హుస్సేన్ 200 మంది అనుచరులతో కలిసి ఆదివారం హైదరాబాద్ దారుస్సలామ్ లో ఎంఐఎం లో చేరారు. ఈ సందర్భంగా మాజీద్ హుస్సేన్ కు ఆకుపచ్చ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఎంఐఎం పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీ. ఎంఐఎం పార్టీలో గెలుపొందిన మొహసిన్ మొహియుద్దీన్, ఆతిఫ్ ఆతిన, నసీం సుల్తానా ఇబ్రహీంలను పూలమాలలు శాలువాలతో ఆత్మీయంగా బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ సన్మానించారు. గతంలో ఎంఐఎం పార్టీలో కొనసాగిన మాజీ హుస్సేన్ కు పార్టీ టికెట్ ఇవ్వకపోవడంతో ఎంఐఎం రెబెల్ అభ్యర్థిగా 59వ డివిజన్ ముకరంపురాలో పోటీ చేసి గెలుపొందారు. కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీలో కలిసి తమ పార్టీలలో చేరాలని ఆహ్వానించినప్పటికీ మాజీ దృశ్యం దాన్ని సున్నితంగా తిరస్కరించి డివిజన్ పెద్దలతో చర్చించి రాబోయే తన రాజకీయ భవిష్యత్తుకు ఎలాంటి ఆటంకం ఉండకుండా తాను అభిమానంతో బారిష్ఠర్ అసదుద్దీన్ ఓవైసీపై, ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ లపై నమ్మకంతో ఏఐఎంఐఎం పార్టీలో చేరుతున్నారని ప్రకటించారు. డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా శ్రమించాలని డివిజన్ ప్రజలు ఏదైతే నమ్మకంతో గెలిపించారో వారి నమ్మకాన్ని, వమ్ము చేయకుండా ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటూ సమస్యల పరిష్కారం కోసం అలుపెరగకుండా కృషి చేయాలని డివిజన్ అభివృద్ధికై అహర్నిశలు పాటుపడాలని అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ తనతో చెప్పారని పేర్కొన్నారు. జావిద్, బాబ్బాయి, ఎక్బాల్, జహూర్, ఫైసల్, హమీద్, తయ్యబ్, ఇంతియాజ్, పార్టీ కార్యాలయ కార్యదర్శి రఫీ తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ధర్మ సంస్థాపనే ఛత్రపతి ఆశయం

● శివసేన (యూబీటీ) గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు డాక్టర్ గణేష్ గౌటే



**హైదరాబాద్,ఫిబ్రవరి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** హిందూ ధర్మ సంస్థాపనకు ఛత్రపతి శివాజీ నిరంతరం సంఘర్షించారని శివసేన (ఉద్ధవ్ బాలా సాహెబ్ థాక్రే) పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు డాక్టర్ గణేష్ గౌటే అన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకల వాల్ పోస్టర్ ను ఆదివారం నారాయణగూడ లోని శివసేన పార్టీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, హైదరాబాద్ నగర ఇంచార్జి కేశవ్ గుప్తా, రాష్ట్ర ప్రధానకార్యదర్శి పూస శ్రీనివాస్ తో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఈ నెల 19వ తేదీన నారాయణగూడ లోని పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జెండా ఆవిష్కరణతో పాటు పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఛత్రపతి శివాజీ ధైర్య సాహసాలు యువతకు ఆదర్శమని, ఆయన ఆశయాల సాధన కోసం యువత పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. గ్రేటర్ హైదరాబాద పరిధిలోని పలు ప్రాంతా నుంచి బైక్ ర్యాలీలు నిర్వహించి అఫ్జల్ గంజ్ లోని ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం వరకు చేరుకుంటాయని ఆయన తెలిపారు. యువత పెద్ద సంఖ్యలో పాల్గొని శివాజీ జయంతి వేడుకలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో శివసేన పార్టీ అధికార ప్రతినిధి రాపాక మహేష్, రాష్ట్ర కార్యదర్శి వికాస్ సింగ్ ఠాకూర్, గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షులు అగ్రేపు వంశీధర్, ఉపాధ్యక్షుడు మల్కాన్ సుదర్శన్, యువసేన గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు బోయ నరేష్ పాల్గొన్నారు.

# రామంతపూర్ ఎలక్ట్రిషన్ యూనియన్ అధ్యక్షుడిగా ఎన్నికైన కొండ బాల్ రెడ్డి

● ప్రభుత్వం ప్రవేట్ ఎలక్ట్రిషన్‌ను ఆదుకోవాలి

● ప్రభుత్వం ఎలక్ట్రిషన్లకు ఉచిత వైద్యం అందించాలి



**ఉప్పల్ ఫిబ్రవరి 15(పిసిడబ్ల్యూ న్యూస్):** రామంతపూర్ డివిజన్ ఎలక్ట్రికల్ యూనియన్ అధ్యక్షుడుగా కొండ బాల్ రెడ్డి ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ఎలక్ట్రిషన్ పనులు చేసే వారికి ఉచిత వైద్యం అందించాలని, ప్రైవేటు ఎలక్ట్రిషన్ గా పనిచేసే ఎలక్ట్రిషన్ లను ప్రభుత్వం ఆదుకోవాలని, లేబర్ కార్డుల పై ప్రభుత్వం అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఎలక్ట్రిషన్ సభ్యుల సమస్యల పై స్పందిస్తానని ఈ సందర్భంగా అన్నారు. ఈ సందర్భంగా ఎలక్ట్రిషన్ ప్రధాన కార్యదర్శిగా దేవేందర్, యాదవ్, కోశాధికారిగా రవి చారి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా రవీందర్ సింగ్, సోషల్ మీడియా అడ్వైజర్ గా అశోక్, రమేష్, ఉపాధ్యక్షులుగా కోటేశ్వరరావు, మాలాద్రి ముఖ్య సలహాదారులుగా శ్రీశైలం, జాకీర్ హుస్సేన్,ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రామంతపూర్ యూనియన్ మాజీ అధ్యక్షులు గణేష్ గౌడ్, మాజీ కోశాధికారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎలక్ట్రిషన్ సభ్యులకు బ్యాగులను ఉచితంగా అందించారు.

# ఘనంగా లంబాడి తండా గ్రామపంచాయతీ శివాలయంలో శివరాత్రి వేడుకలు





**బెల్లంపల్లి ఫిబ్రవరి 15 (పీసీడబ్ల్యూ న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం లంబాడి తండా గ్రామపంచాయతీలోని అత్యంత పురాతన స్వయంభు శివాలయంలోని శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామాల్లో కోలహాలంగా సంతరించింది. ఈ సందర్భంగా లంబాడి తండా గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం, స్వయంభు శివాలయ నిర్వహణ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా వారం రోజుల నుండి శ్రమించి కరెంటు స్తంభాలు ఏర్పాటు చేసి విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. పరిసరాలను పరిశుభ్రత చేసి, గుడికి రంగులతో ముస్తాబ్ చేశారు. ఈ సందర్భంగా స్వయంభు శివాలయ నిర్వహణ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు కనవేనీ రాజేశం, కందుల రాజమౌగిళి, లంబాడి తండా గ్రామ సర్పంచ్ సాగర్ల లక్ష్మణ్, ఉప సర్పంచ్ రంగ ప్రశాంత్, మాట్లాడుతూ దాదాపు 100 సంవత్సరాల ముందు స్వయంభుగా శివలింగం ఏర్పాడిందాని, తదంతరం శివాలయంగా ఏర్పాటు చేయడం జరిగింది.. గ్రామస్తులు గుడి వద్దనే బోనాలను ఏర్పాటు చేసుకొని, వంట వార్పు కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఎంతో మంది భక్తుల కోరికలు నెరవేర్చిన దేవుడిగా ప్రసిద్ధి. మరో బుగ్గ రాజరాజేశ్వరి దేవాలయంగా మారి నేడు జాతరగా మారింది. ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి గుడి అభివృద్ధి చేయాలని గ్రామ పాలకవర్గం, గుడి కమిటీ సభ్యులు, గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ రంగ వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు బాలు యాదవ్, గ్రామ పెద్దలు బందారపు లక్ష్మణ్, అజ్మేర సుభాష్, గ్రామ యూత్ సభ్యులు మేకల సంజు, యాదండ్ల హరీష్, రంగ శ్రీరాం, సాయి కూమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు కురవి శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో మహా అన్నప్రసాద వితరణ



**హైదరాబాద్ ఫిబ్రవరి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** కురవి భద్రకాళి సమేత వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహా శివరాత్రి పండుగ సందర్భంగా ఈనెల 16వ తేదీన సోమవారం ఉదయం 9 గంటలకు శ్రీ వీరభద్ర స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటి సభ్యులు కాసుల మల్లిఖార్జున్, సేవా సమితి అధ్యక్షుడు షాబాద్ వెంకటేశం, ప్రధానకార్యదర్శి కాసుల వినోద్ తెలిపారు. మహబూబాబాద్ జిల్లా కురవిలో జరుగుతున్న బ్రహోత్సవ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేల సంఖ్యలో భక్తులు హాజరవుతారని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా 4వేల మందికి పైగా అన్న ప్రసాద వితరణకు ఏర్పాట్లు చేసినట్లు వారు పేర్కొన్నారు. అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి డిప్యూటీ స్పీకర్, ఎమ్మెల్యే జె. రాంచందర్ నాయక్, ఉత్సవ కమిటీ చైర్మన్ కూర రవీందర్ రెడ్డి, ఆలయ ఈఓ సత్యనారాయణ, మేకల దామోదర్ రెడ్డి లతో పాటు వివిధ ప్రభుత్వ విభాగాల అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు, ప్రజా ప్రతినిధులు, తదితర ప్రముఖులు హాజరవుతారని తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో శ్రీ వీరభద్ర స్వామి సేవా సమితి ప్రతినిధులు నగ్రా దేవేందర్, నగ్రా విజయ, రమణ, కొండూరు వినోద్ కుమార్, సంజన, శ్వేత, స్రవంతి, స్వాతి, చంద్రుడు, సతీష్, భారతి, లక్ష్మి, వందన, శకుంతల, అండాలు, శ్యామ్, సంధ్యారాణి, విజయ, సాయి కిషోర్, సాయి కిరణ్, మౌనిక, శివాని, కాసూల అనసూయ వెంకటేశం కుటుంబ సభ్యులు, తదితరులు ఈ అన్నప్రసాద వితరణలో సేవ అందించనున్నారని వారు తెలిపారు.

# కూసుమంచిలో భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి

● పురాతన ఘనపేశ్వరాలయంలో బీజేపీ నేతల ప్రత్యేక పూజలు



**ఖమ్మం, ప్రతినిధి ఫిబ్రవరి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పాలేరు నియోజకవర్గం, కూసుమంచి మండల కేంద్రంలోని చారిత్రాత్మక, అత్యంత పురాతనమైన శ్రీ ఘనపేశ్వర స్వామి ఆలయం శివనామస్మరణతో మార్మోగింది. ఈ పవిత్ర సందర్భంలో బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవికి వాసుదేవరావు, జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు లు ఆలయాన్ని సందర్శించి స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు వారికి తీర్థ ప్రసాదాలను అందజేసి, ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు పలువురు బీజేపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్య రక్షణతోనే రాజ్యాంగ రక్షణ







**• ఐఎల్‌పిఎ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిని నరేందర్**

**విశాఖపట్నం జిల్లా,ఫిబ్రవరి 15(పిసిడబ్ల్యూ న్యూస్):** అణగారిన పీడిత ప్రజలు ఐక్యమై ప్రజాస్వామ్యాన్ని రక్షించుకున్నపుడే రాజ్యాంగం రక్షించబడుతుం దని ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిని నరేందర్ అన్నారు. భారత నాస్తిక సమాజం 54వ వ్యవస్థాపక దినోత్సవం, భా.నా స వ్యవస్థాపకులు డాక్టర్ జయగోపాల్ రెండవ వర్ధంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశాఖపట్నం జిల్లా కేంద్ర పౌర గ్రంథాలయంలో రాజ్యాంగం ప్రస్తుత పరిస్థితులు అనే అంశంపై భా.నా.స జాతీయ సమన్వయకర్త జె రవి అధ్యక్షతన ఆదివారం జరిగిన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. వేల సంవత్సరాలుగా భారతదేశంలోని మెజార్టీ ప్రజలను కులం, అంటరానితనం పేరుతో అణచివేసారని, బ్రాహ్మణీయ ఆధిపత్య పాలకులు మనుధర్మ శాస్త్రం పేరుతో దేశ మూలవాసి ప్రజలను విద్యకు, ఆస్తికి, అధికారానికి దూరం చేశారని, దేశంలో సగభాగమైన మహిళలను సైతం శూద్రుల లాగానే అణచివేశారని ఆ అణిచివేత కారణమైన మనుధర్మ శాస్త్రాన్ని 1927లో తగలబెట్టిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్వాతంత్రానంతరం సమానత్వం, సౌభ్రాత్రుత్వంతో కూడిన రాజ్యాంగాన్ని అందించారని, ఎస్సీ ఎస్టీలకు విద్యా ఉద్యోగాలతో పాటు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించారని అన్నారు. రాజ్యాంగం మెజార్టీ ప్రజలకు వ్యతిరేకంగా ఉందని పెరియార్ రాజ్యాంగాన్ని తగలబెట్టారని, స్వాతంత్రం వచ్చిన సందర్భంలో కూడా వెండి సంకెళ్లు పోయి బంగారు సంఖ్యల్లో పడ్డాయని పెరియార్ అన్నారు. పీడిత ప్రజల విముక్తి కోసం రాజ్యాంగంలో ఎన్ని హక్కులు పొందుపరిచినప్పటికీ ఆ రాజ్యాంగ అమలు దోపిడీ పాలకుల చేతిలో ఉండడం వల్ల రాజ్యాంగాన్ని వారికి అనుకూలంగా సవరణలు చేసుకుంటూ ప్రజల్ని మరింత అణిచివేస్తున్నారని, ప్రజాస్వామ్య రక్షణతోనే రాజ్యాంగ రక్షణ జరుగుతుందని ప్రజాస్వామ్య రక్షణ జరగాలంటే నైతిక విలువలు కలిగిన జయగోపాల్, పెరియార్ లాంటివాళ్ళు చట్టసభల్లోకి వెళ్లాలని మెజార్టీ ప్రజలైన ఓబీసీలు చట్టసభల బయట ఉండడం వల్ల ఎస్సీ, ఎస్టి ప్రజా ప్రతినిధులు చట్టసభల్లో ఆధిపత్య దోపిడి కులాల పార్టీలకు బానిసలుగా బతకాల్సి వస్తుందని అన్నారు. ఇంటింటికి రాజ్యాంగ చేర్చడం ద్వారానే ప్రజల్ని చైతన్య పరచి విలువల సమాజాన్ని నిర్మితం చేయొచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైటర్స్ అకాడమీ చైర్మన్, లీడర్ పత్రిక ఎడిటర్ వి.వి. రమణమూర్తి సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. బా.నా.స వ్యవస్థాపకులు డాక్టర్ జయగోపాల్ పెరియార్ సిద్ధాంత బాటలో జీవితాన్ని త్యాగం చేసి ఎన్నో ఉద్యమాలు చేయడమే కాకుండా కుటుంబాన్ని మొత్తం పెరియార్ సిద్ధాంత ఉద్యమంలో భాగస్వాములను చేయడం గొప్ప విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వేదాంత మౌర్య మాట్లాడుతూ బాల్య దశ నుండే విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథం అలవరచడకోసం సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ను ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యం చేసిన ఘనత జయగోపాల్ కు దక్కుతుందని అన్నారు. సిపిఐ ఆంధ్ర రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె వి సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ రాజ్యాంగంలో పొందుపర్చినట్లుగా సమానత్వం అనేది బూటకంగా మారిందని, దేశంలో ప్రశ్నించే గొంతులను అక్రమ కేసులతో జైళ్లలో పెట్టడం సర్వ సాధారణమైందని అన్నారు. భారత రాజ్యాంగాన్ని వ్యతిరేకించిన శక్తులే నేడు ఆ రాజ్యాంగాన్ని అమలు చేసే స్థానంలో ఉండడం వల్ల వారి ఇష్టానురీతిగా చట్టాలు సవరణ చేయడమే కాకుండా ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెడుతున్నారని అన్నారు. బ్రిటీష్ కాలం నాటి చట్టాలను సరళతరం చేయాల్సిన పాలకులు చట్టాలను భారత న్యాయ సన్నిహిత పేర్లతో మరింత కఠినతరం చేస్తున్నారని అన్నారు. శ్రామికుల హక్కులు కాలరాసే చట్టాలను తీసుకురావడం కూడా చేస్తున్నారని అన్నారు. జీవరాశులు నివసించే ఖనిజ సంపదలను, సహజ వనరులను ధ్వంసం చేయడం వల్లనే జంతువులు ఊళ్ళ మీద పడుతున్నాయని, ఖనిజ సంపదలు సమృద్ధిగా ఉండే ప్రాంతంలో ఉన్న మావోస్టులను అంతమొందిస్తున్నారని అన్నారు. రాజ్యాంగం ప్రజలకు స్వేచ్ఛను కల్పించినప్పటికీ అది మాటలకే పరిమితమైందని అన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభంగా ఉండే మీడియా కూడా అధికార పక్షానికి కొమ్ముకాస్తున్న దుస్థితిలో ప్రజాస్వామ్యముందని అన్నారు. పాలకుల దోపిడీని గుర్తించే బాటలో ప్రజలు ముందుకు సాగుతున్నారని అన్నారు. జయగోపాల్ ఆలోచనలను నేటి తరం ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఆయనకిచ్చే నిజమైన నివాళని అన్నారు. భా.నా.స ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామమూర్తి మాట్లాడుతూ భారత నాస్తిక సమాజం అంటే మూఢ నమ్మకాలపైనే పనిచేయడం కాదు. మానవ హక్కులు, పీడిత ప్రజల విముక్తి కోసం పోరాటం చేయడమని అన్నారు. రాజ్యాంగంలో ప్రజల మేలు కోసం, దేశ రక్షణ కోసం, జీవించే హక్కు కోసం ఎన్నో ఆర్టికల్స్ పొందుపరిచారని, ఆదివాసీ ప్రాంతాలను రక్షించడంతో పాటు అడవులను రక్షించడం కోసం రాజ్యాంగంలో పొందుపరచారని, ఎన్నో హక్కులను పొందుపరచిన రాజ్యాంగ మౌలిక సూత్రాలను పాఠ్య పుస్తకాల్లో పొందుపరచాలని డిమాండ్ చేసారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేసినప్పుడే ప్రజల అభివృద్ధి జరుగుతుందని అన్నారు. సెక్యులర్ దేశమని మాట్లాడుతున్నా మత మూఢత్వాలతో పాలన కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీమ్ సేన నాయకులు రవి సిద్ధార్థ మాట్లాడుతూ సర్వ సత్తాక గణతంత్ర దేశంగా ప్రకటించుకొని, సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వం కోసం వ్రాసుకున్న రాజ్యాంగం అమలులో లోపాల వల్ల నష్టం జరుగుతుందని అన్నారు. సెక్యులర్ దేశమంటూనే మతోన్మాదాన్ని పెంచి ప్రజలను అల్లకల్లోలం చేస్తున్న పాలకుల కుట్రలను అర్థం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు కె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కుల వ్యవస్థ, మనుధర్మం, భారత రాజ్యాంగం పట్ల స్పష్టమైన అవగాహన కలిగిన జయగోపాల్ ప్రజలను చైతన్యం చేసి పోరాటాలకు సమాయత్తం చేయడంలో జీవితాన్నే త్యాగం చేశారని అన్నారు. దేశాన్ని పాలిస్తున్న బిజెపి పాలకులు ఇవిఎం ల ద్వారా దొడ్డి దారిన మూడోసారి అధికారంలోకి వచ్చారని అన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన రిజర్వేషన్ల ద్వారా చట్టసభల్లోకి ప్రవేశిస్తున్న ఎస్సీ, ఎస్టీ లు నిస్సాయులుగా ఉన్నారని, ఎస్సీ లకు ప్రత్యేక నియోజకవర్గాల లేనందునే వారు బానిసలుగా కొనసాగుతున్నారని, ఎస్సీ లకు ప్రత్యేక నియోజకవర్గాల కోసం అంబేద్కర్ కృషి చేస్తే గాంధీ అడ్డుకొని నష్టం చేశాడని అన్నారు. రాజ్యాంగం రూపంలో మనుధర్మ శాస్త్రం అమలవుతుందని అన్నారు. రాజ్యాంగ అమలు కోసం, సమానత్వం కోసం ప్రజలను సమాయత్తం చేయాలని అన్నారు. బడా వ్యాపారులు చేసిన లక్షల కోట్ల అప్పులు మాఫీ చేసే పాలకులు చిన్న, సన్నకారు ప్రజలకిచ్చిన రుణాలను ముక్కు పిండి వసూలు చేస్తున్నారని అన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించి, తిరుగుబాటు చేస్తున్న ప్రజలను టార్గెట్ పెట్టి చంపడం ఏ దేశంలో లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చైతన్య మహిళ సంఘం నాయకురాలు డి లలిత మాట్లాడుతూ ప్రజలకు వ్యతిరేకమైన భావజాలాన్ని ప్రజలపై రుద్దుతున్న బిజెపి దాని అనుబంధ విభాగాలను వ్యతిరేకించాలని అన్నారు. కుటుంబాల ఐక్యతతో భావజాల వ్యాప్తితో ముందుకు సాగాలని అన్నారు. భా.నా.స విశాఖ జిల్లా అధ్యక్షులు నూకరాజు మాట్లాడుతూ మూఢనమ్మకాల వల్ల పేద ప్రజలకు జరుగుతున్న నష్టాన్ని ప్రజలకు వివరించడంలో జయగోపాల్ కీలకపాత్ర పోషించారని, పీడిత ప్రజల విముక్తి కోసం త్యాగపూరిత ఉద్యమాలు చేసిన జయగోపాల్ స్ఫూర్తితో మతతత్వ రాజకీయాలను ఎదురించాలని అన్నారు. మనువాద పాలకుల కుట్రలను గమనించాలని, రాజ్యాంగ స్ఫూర్తికి కలుగుతున్న నష్టాన్ని, ప్రజాస్వామ్యానికి కలిగిన ప్రమాదాన్ని గుర్తించాలని అన్నారు. ప్రజాస్వామ్యానికి ప్రమాదం కలిగిస్తున్న పాలకులు హిందూ మతానికి ప్రమాదం కలుగుతుందని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. రాజ్యాంగ ఫలాలు అనుభవిస్తున్న వారు రాజ్యాంగ పరిరక్షణ కోసం, విలువల రాజకీయ స్థాపన కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ దళిత హక్కుల సంఘం నాయకులు బి వెంకట్రావు, బా.నా.స మహిళా విభాగం నాయకురాలు జె శ్యామల, స్వప్న, లలిత, స్వర్ణ, సరళ, లక్ష్మీ, సంతోష్, బి జోగినాయుడు, బోనేల కుమారస్వామి, త్రిలోచనరావు, శ్రీనివాసరావు, న్యాయవాది అప్పారావు, డార్విన్ రాము తదితరులు పాల్గొని మాట్లాడగా బా.నా.స మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ ఎస్ మురళి వందన సమర్పణ చేశారు.

## మహాశివరాత్రి వేళ ఖమ్మంలో ఆధ్యాత్మిక సందడి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న తాతా మధుసూదన్, వద్దిరాజు రవిచంద్ర







**ఖమ్మం, ప్రతినిధి ఫిబ్రవరి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఖమ్మం జిల్లాలో భక్తిశ్రద్ధల వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ గారు, రాజ్యసభ సభ్యులు మరియు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర గారితో కలిసి పలు శివాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.కూసుమంచి లోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం, తీర్థాల సంగమేశ్వర స్వామి ఆలయం, అలాగే ఖమ్మం పట్టణంలోని గుంటు మల్లేశ్వర స్వామి ఆలయాలను దర్శించుకుని స్వామివారికి పూలమాలలు సమర్పించి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు, అర్చకులు వారికి స్వాగతం పలికి ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా అభివృద్ధి చెందాలని, ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారు ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షుతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో రూరల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, నాయకులు ముత్యాల వెంకట అప్పారావు, బాలు నాయక్, కూసుమంచి మరియు తీర్థాల సర్పంచులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి.

## ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మహా శివరాత్రి ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళనం

**• ఘనంగా శివపార్వతుల కళ్యాణం • రాధా మనోహర్ దాస్ ప్రవచనం**

**• ఉర్రూతలూగించిన నల్గొండ గద్దర్ • ఆకట్టుకున్న ప్రముఖులచే సాంస్కృతిక కార్యక్రమాలు**





**హన్మకొండ,ఫిబ్రవరి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆధ్యాత్మిక చరిత్ర కలిగిన హనుమకొండ నగరం నడిబొడ్డున ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి ఆధ్యాత్మిక సాస్కృతిక సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఇండస్ ఫౌండేషన్ చైర్మన్ ఏనుగుల రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నగరంలో ఆధ్యాత్మిక సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటారు దానిలో భాగంగా ఆదివారం మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలు ఆద్యాంతం భక్తులను భక్తి పరవశంతో పరవశించేలా చేశాయి. శివపార్వతుల కళ్యాణం, కూచిపూడి నృత్యం, యుద్ధకళ ప్రదర్శన, ప్రముఖ సింగర్ లచె జానపద గేయాలు, రాధా మనోహర్ ప్రవచనాలు, ఆర్పి పట్నాయక్, నిహాల్ కొండూరి, ప్రకృతి రెడ్డి స్వరాభిషేకం, దేశపతి శ్రీనివాస్ ప్రసంగం, నల్లగొండ గద్దర్ ప్రదర్శనలతో వేడుకల ప్రాంతమంతా దద్దరిల్లింది.

## మహాశివరాత్రి వేళ తీర్థాల సంగమేశ్వరుని దర్శించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి... భక్తులకు మెరుగైన సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి





**ఖమ్మం,ప్రతినిధి ఫిబ్రవరి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఖమ్మం రూరల్ మండలం తీర్దాలలోని శ్రీ సంగమేశ్వర స్వామి ఆలయంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తన సతీమణి మాధవి గారితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పరమశివుడి ఆశీస్సులతో జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి సాధించి, ప్రజలంతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించాలని భగవంతుడిని ప్రార్థించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్వామివారి చల్లని దీవెనలు భక్తులందరిపై నిలవాలని, జిల్లాలో శాంతిసమృద్ధి నెలకొనాలని ఆకాంక్షించారు. మహాశివరాత్రి సందర్భంగా భారీగా తరలివస్తున్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ప్రాంగణంలో సమగ్ర ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.దర్శనానంతరం ఆలయం వద్ద, జాతర సందర్భంగా చేపట్టిన ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన కలెక్టర్, భక్తుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. క్యూలైన్‌లో ఉన్న భక్తులకు కలెక్టర్ దంపతులు పండ్లు పంపిణీ చేశారు. దర్శనం వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, త్రాగునీరు, వైద్యసేవలు, పారిశుధ్య పనులు నిరంతరం కొనసాగించాలని, ఆలయానికి వచ్చే రహదారులపై ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని అధికారులకు సూచించారు.అనంతరం ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు, అర్చకులు కలెక్టర్ దంపతులను శాలువాతో సత్కరించి, స్వామివారి శేషవస్త్రాలు, తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, దేవాదాయ శాఖ అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు

**- ప్రత్యేకంగా ఆకట్టుకున్న బంజారాల నృత్యాలు**





**అన్నమయ్య జిల్లా: పుంగనూరు: ఫిబ్రవరి 15 (ఆంధ్రప్రదేశ్: పి సి డబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** అన్నమయ్య జిల్లా పుంగనూరు పట్టణంలో బంజారాల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పుంగనూరు మండలం సుగాలిమిట్ట గ్రామంలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించారు. బంజారాలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సుగాలిమిట్ట గ్రామం నుంచి పుంగనూరు పట్టణంలోని ముడెప్ప సర్కిల్ వరకు బాణాసంచాల కాలుస్తూ, బళ్లారి డ్రమ్స్, డిజె సౌండ్స్, నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ సంఘం సభ్యులు, అధిక సంఖ్యలో బంజారాలు పాల్గొన్నారు.

## శివాలయాలలో భక్తులతో కిటికీటలాడిన ఆలయాలు





**అన్నమయ్య జిల్లా: పుంగనూరు: ఫిబ్రవరి 15 (ఆంధ్రప్రదేశ్: పి సి డబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** మహా శివరాత్రి సందర్భంగా ముక్కంటి శివాలయాలు భక్తులతో కిక్కిరిశాయి. పుంగనూరు పట్టణం లోని శ్రీభోగ నంజుండేశ్వర స్వామి, శ్రీకాశీ విశ్వేశ్వర స్వామి, పంచముఖ మృత్యుంజయ స్వామి, సోమేశ్వర స్వామివారి ఆలయాల్లో రుద్రాభిషేకాలు, బిల్వార్చనలు, ధూప దీప నైవేద్యాలను అర్చకులు సమర్పించారు. ఆలయ అర్చకులు శివపార్వతులను ప్రత్యేక పుష్పాలతో అలంకరించారు.భక్తులు స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి పరమశివున్ని ప్రార్థించారు. ఆలయ అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.ఆలయ నిర్వాహకులు అర్చకులు భక్తులకు మౌలిక వసతులు కల్పించారు. పుంగనూరు సి.ఐ సుబ్బారాయుడు ఆ ధ్వర్యంలో శివాలయాలతో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.

## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు: జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు జిల్లా,ఫిబ్రవరి 15(పిసిడబ్ల్యూ న్యూస్):**మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక లతో పాటు ఎన్నికల కోడ్ అమలు నేపథ్యంలో కలెక్టరేట్ లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు (greevence day )చేసినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. అధికారులు అందరూ ఎన్నికల విధుల్లో ఉన్నందున ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.ప్రజలు గమనించాలని కలెక్టర్ కోరారు.



# సేక్రేడ్ హార్ట్ హై స్కూల్లో ఘనంగా 16వ వార్షికోత్సవ వేడుకలు

**• ముఖ్య అతిథులుగా పాల్గొన్న బిషప్ సెక్రటరీ సగిలి ప్రకాష్ ఫాదర్**

**ఖమ్మం, ప్రతినిధి ఫిబ్రవరి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):**నగరంలోని దాన్వాయిగూడెం కాలనీలో సేక్రేడ్ హార్ట్ హై స్కూల్లో 16వ వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా, సాంప్రదాయబద్ధంగా నిర్వహించబడ్డాయి. విద్యార్థుల ప్రతిభ, క్రమశిక్షణ, సాంస్కృతిక నైపుణ్యాలను ప్రతిబింబించేలా కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా బిషప్ సెక్రటరీ సగిలి ప్రకాష్ ఫాదర్ , ఖమ్మం అర్బన్ సిఐ భాను ప్రకాష్ హాజరయ్యారు. ఈ యొక్క కార్యక్రమాన్ని బిషప్ సెక్రటరీ సగిలి ప్రకాష్ ఫాదర్ జ్యోతి ప్రజ్వలన వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పిల్లల అభివృద్ధి పాఠశాల ఒక్కటే బాధ్యత కాదు కుటుంబం కూడా సమాన భాగస్వామి. తల్లిదండ్రులు పిల్లలకు టీచర్లను గౌరవించమని, శ్రద్ధగా చదవమని ప్రోత్సహించాలి. టీచర్లు ప్రేమతో, శ్రద్ధతో బోధించాలి. పరస్పర సహకారంతోనే పిల్లలు మంచి పౌరులుగా



ఎదుగుతారు.మార్కులు ముఖ్యమే కానీ అవే అంతా కావు. వ్యక్తిత్వ వికాసం, విలువలు, నాయకత్వ లక్షణాలు కూడా అవసరం. పిల్లలను ఇతరులతో పోల్చకుండా, వారి ప్రతిభను ప్రోత్సహిద్దాం.మనమందరం కలిసి కృషి చేసి, మంచి విలువలతో కూడిన భావి భారత పౌరులుగా మన పిల్లలను తీర్చిదిద్దుకుందాం. అని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు నృత్యాలు, గేయాలు, నాటికలు, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించి ప్రేక్షకులను మెప్పించారు. పాఠశాలలో విద్య, క్రీడలు, సాంస్కృతిక రంగాల్లో ప్రతిభ కనబర్చిన



విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు.పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ స్టెఫీ మాట్లాడుతూ.. 16 సంవత్సరాల ప్రయాణంలో సంస్థ సాధించిన విజయాలను స్మరించుకుని, తల్లిదండ్రుల సహకారం మరియు ఉపాధ్యాయుల అంకితభావంతోనే ఈ స్థాయికి చేరుకున్నామని తెలిపారు. భవిష్యత్తులోనూ ఉత్తమ విద్యా ప్రమాణాలను కొనసాగిస్తామని హామీ ఇచ్చారు.ఈ వేడుకలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, తదితరుల సమక్షంలో ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా ముగిశాయి.

## శ్రీ రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయంలో ఘనంగా మహా శివరాత్రి వేడుకలు



**హన్మకొండ, ఫిబ్రవరి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** శ్రీ రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయంలో మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం 3:30 గంటలకు సుప్రభాత సేవ మంగళ వాయిద్య సేవ నిర్వర్తించి ఉత్తిష్ఠ గణపతి ఆరాధన రుద్రేశ్వరునికి పాశుపత రుద్రాభిషేకం నిర్వర్తించి ఉదయం 5 గంటల నుండి సామూహిక రుద్రాభిషేకాలు రాత్రి 10 గంటల వరకు నిర్వహించారు. సాయంత్రం ఐదున్నర గంటలకు ఉత్తరాషాడ నక్షత్రం సుముహూర్త సమయంలో రుద్రేశ్వరి రుద్రేశ్వర స్వామి వారి కల్యాణోత్సవం మహాగణపతి ఆరాధనతో ప్రారంభమైనది. స్వస్తి పుణ్యాహవాచనం పంచగవ్య పూజ పంచాన్నిక దీక్షను అనుసరించి అంకురారోపణ నందీశ్వర బృంగేశ్వర పూజ నిర్వర్తించి రుద్రేశ్వరి రుద్రేశ్వర స్వామివార్లను కళ్యాణ వేదికపై ప్రతిష్ఠించిన సందర్భంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త వద్దిరాజు వెంకటేశ్వర్ల దంపతులు ముత్యాల తలంబ్రాలను మంగళ వాయిద్యాల మధ్య స్వామివారికి పట్టు



వస్త్రాలు సమర్పించారు. యజ్ఞోపవీత దారణ భాషిగా ధారణ జిలకర్ర బెల్లం పాదపూజ మహా సంకల్ప మంత్ర పఠనముతో సుముహూర్త సమయమున మంగళ గౌరీ పూజ మాంగల్య ధారణ అక్షతారోహణ పుష్పార్చన నిర్వర్తించడం జరిగినది. ఈ కళ్యాణానికి ఉభయ దాతలుగా వద్దిరాజు వెంకటేశ్వర్ల దంపతులు, మాడిశెట్టి సాంబయ్య దంపతులు వరుడు తరపున వెంకటేశ్వరరావు, వధువు పక్షాన మాడిశెట్టి సాంబయ్య దంపతులు కళ్యాణకర్తలుగా వ్యవహరించారు. వేద పండితుల ఆధ్వర్యంలో కల్యాణ వ్రతం



నిర్వర్తించడం జరిగినది లింగోద్భావ సమయమున మహాన్యాస పూర్వక 111రుద్రములతో నమక చమకాదులతో 101 లీటర్ల ఆవుపాలతో 51 లీటర్ల ఆవు పెరుగుతో పుట్ట తేనెతో నెయ్యి చక్కెరతో పండ్ల రసములతో 12 మంది వేద పండితుల ఆధ్వర్యంలో మహా రుద్రాభిషేకం రాత్రి 12 గంటల నుండి ఉదయం 5 గంటల వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదరికం, సంప్రదాయాలు కాదు భవిష్యత్ ముఖ్యం

**- బాల్య వివాహాలకు ముగింపు పలకండి**

**- డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (లా అండ్ ఆర్డర్) ప్రసాదరావు**




**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** పేదరికం, సంప్రదాయాలు కాదు పిల్లల భవిష్యత్ ముఖ్యం అని, బాల్య వివాహాలకు ముగింపు పలకాలనీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (లా అండ్ ఆర్డర్) ప్రసాదరావు అన్నారు. జీవితంలో స్థిరపడిన తర్వాతనే వివాహం చేసుకోవాలని, అందుకు చదువు ఒక్కటే ఏకైక మార్గమని పేర్కొన్నారు. యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటినరీ కాలేజ్ ఆఫ్ ఎక్స్ లెన్స్, ఎన్ఎస్పి క్యాంపు నందు 'బాల్ వివాహ ముక్త్ భారత్ రథయాత్ర' ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ... బాల్య వివాహాలను నిరోధించడానికి 'బాల్య వివాహ నిరోధక చట్టం 2006' ను పకడ్బందీగా అమలు చేస్తున్నామని అన్నారు. అనాదిగా వస్తున్న ఈ సాంఘిక దురాచారాన్ని ఇకపై సహించవద్దని, దీనికి ముగింపు పలకాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. పిల్లల తల్లిదండ్రులతో నిరంతరం మాట్లాడాలని, తమ కళాశాలలో, పాఠశాలలో జరిగే అన్ని విషయాల పట్ల తల్లిదండ్రులతోటి చర్చించాలని అన్నారు. అప్పుడే తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచిస్తారని, చదువుకుని స్థిరపడే వరకు వివాహ ఆలోచన రాకుండా ఉండే అవకాశం ఉందని అన్నారు. బాల్య వివాహం చేయడం వలన విద్యకు అంతరాయం కలగడంతోపాటు ఆరోగ్య సమస్యలు వస్తాయని, శారీరకంగా, మానసికంగా సిద్ధంగాలేని వయసులో గర్భధారణ వల్ల ప్రమాదాలు ఎక్కువ అవుతాయని అన్నారు. విద్య లేకపోవడం వల్ల మంచి ఉద్యోగ అవకాశాలు తగ్గిపోయి, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, అలాగే మహిళా సాధికారతకు వారి స్వప్నాలు, ఆశయాలకు అడ్డంకిగా నిలిచి జీవితాన్ని మధ్యలోనే ముగింపు పలుకుతున్న సందర్భాలు అనేకం ఉన్నాయని గుర్తు చేశారు. పేదరికం, అజ్ఞానం, సామాజిక వత్తుడి, సాంప్రదాయాలు బాల్యవివాహాలకు కారణాలు అవుతున్నాయని, ఆడపిల్లలు భారం కాదని హితవు పలికారు. పేదరికం, సాంప్రదాయాలతో పోరాడి బాల్యవివాహాలను నిరోధించాలంటే చదువు ఒక్కటే ఏకైక మార్గమని ఆయన నొక్కి వక్కాణించారు. గత రెండేళ్లుగా ఎయిడ్ సేవా సంస్థ ద్వారా చేస్తున్న వివిధ కార్యక్రమాలను ఆయన ప్రశంసించారు. ఈ రథయాత్ర ద్వారా ఖమ్మం జిల్లాలోని ప్రతి ఒక్కరికి బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలను వివరించి, 2030 లోపే ఖమ్మం జిల్లాలో బాల్యవివాహ రహిత జిల్లాగా మార్చడానికి పోలీసుశాఖ కూడా పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని పేర్కొన్నారు. మరో అతిధి బాలల సంక్షేమ కమిటీ చైర్పర్సన్ భారతరాణి మాట్లాడుతూ.. జిల్లాలో బాల్యవివాహాలను



నిర్మూలించడానికి స్త్రీ శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, బాలల సంక్షేమ కమిటీ, పోలీసు శాఖతో పాటు స్వచ్ఛంద సంస్థల వారి సహాయ సహకారాలతో నిరంతరం అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. బాల్యవివాహాల నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థ, బాలలపై లైంగిక దాడులు, బాలల అక్రమ రవాణా తదితర అంశాలపై అవగాహన కల్పిస్తూ విద్యను ప్రోత్సహించడం ద్వారా బాలల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడుతున్నామని స్పష్టం చేశారు. బాలికలు చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తల్లిదండ్రులకు, చదువుకున్న కళాశాలకు మంచి పేరు తీసుకువచ్చి దేశాభివృద్ధికి పాటుపడాలని కోరారు. బాలల సమస్యలను చైల్డ్ లైన్టర్ అయినట్టుగా ఫోన్ చేసి తెలపాలన్నారు. యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ డైరెక్టర్ పిఎస్ఎస్ హరి ప్రసాదరావు మాట్లాడుతూ... గత రెండున్నర సంవత్సరాలుగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యపేట జిల్లాలలో తమ సంస్థ ద్వారా బాల్యవివాహాల నిర్మూలనకు నిరంతరం వివిధ శాఖల సహాయ సహకారాలతో అవగాహన కార్యక్రమాలు, శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ ఆపరేషన్ స్మైల్ ముస్కాన్ నందు కీలక పాత్ర పోషిస్తున్నామని, బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ఎంతో కృషి చేస్తున్నామని తెలిపారు. జాతీయ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం ప్రతి 50 మంది ఆడపిల్లలు ఒకరికి బాల్య వివాహం జరుగుతుందని, 2030 లోపు బాల్యవివాహాలను 10 శాతంలోపు తగ్గించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ రథయాత్ర ఆదివారం నుంచి జిల్లాలో ఉన్న 21 మండలాలలో ప్రచారం చేస్తుందని, అవగాహన ద్వారానే బాల్యవివాహాలను నిర్మూలించవచ్చని, తల్లిదండ్రులు, ప్రజలు, అధికారులు సహకరిస్తే త్వరలోనే మనం బాల్య వివాహరహిత ఖమ్మం జిల్లాను చూడొచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం ముఖ్య అతిథి ప్రసాదరావు వారి చేతులమీదుగా రథయాత్రను ప్రారంభించి అనంతరం బాల్య వివాహాల నిర్మూలన కొరకై ప్రచారానికి కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎయిడ్ సంస్థ డైరెక్టర్ పిఎస్ఎస్ హరి ప్రసాదరావు, వాణి, కో-ఆర్డినేటర్లు కె. శ్రీనివాస్, వి. రాజేష్, కళాశాల ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మి, ఫిజికల్ డైరెక్టర్ సత్య స్వరూపిణి, టీం సభ్యులు రాందాస్ రవిచంద్ర, రవీంద్ర భాస్కర్, కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

# ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు

● శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి ఆలయం ఛైర్మెన్ పైడిపల రఘు చాంద్



**హన్మకొండ, ఫిబ్రవరి 15(పిసిడబ్ల్యూ న్యూస్):** శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి ఆలయం ఛైర్మెన్ పైడిపల రఘు చాంద్ ప్రజలకు శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారుమహాశివరాత్రి ఆధ్యాత్మిక శక్తిని పెంపొందించే మహత్తర పర్వదినమని, శివభక్తి ద్వారా మనసుకు ప్రశాంతత, జీవితానికి సరైన మార్గనిర్దేశం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. శివుని అనుగ్రహంతో రాష్ట్ర ప్రజలందరికీ ఆరోగ్యం, శాంతి, సుఖసంతోషాలు కలగాలని ఆయన ఆకాంక్షించారు. ధర్మం, న్యాయం, సత్య మార్గంలో నడవాలని ఈ పర్వదినం మనకు సందేశం ఇస్తుందని పైడిపలా రఘు చాంద్ తెలిపారు. శివరాత్రి ఉపవాసాలు, జాగరణ, అభిషేకాలు, ప్రత్యేక పూజల ద్వారా భక్తులు ఆత్మశుద్ధి సాధిస్తారని, ఇది చెడు అలవాట్లను విడిచిపెట్టి మంచి మార్గంలో నడవడానికి ప్రేరణనిస్తుందని ఆయన పేర్కొన్నారు. శివ లింగారాధన ద్వారా సమాజంలో సౌభ్రాతృత్వం, ఐక్యత పెరుగుతాయని అన్నారు. మహా శివరాత్రి ఉపవాస పూజలు నిర్వహిస్తున్న భక్తులందరికీ ఆ శివయ్య ఆశీర్వాదం ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షిస్తూ, ప్రతి కుటుంబంలో ఆనందం, ఐశ్వర్యం, శ్రేయస్సు వెల్లి విరియాలని కోరారు. ఈ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని, ప్రజలంతా భక్తిశ్రద్ధలతో శివనామస్మరణ చేస్తూ శాంతియుతంగా పండుగను జరుపుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ పర్వ దినం సందర్భంగా ప్రముఖులు స్థానిక ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు, హన్మకొండ మాజీ ఎమ్మెల్యే మర్తినేని ధర్మారావు, హన్మకొండ ఆర్డీఓ రమేష్ రాథోడ్, కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, తహసీల్దార్ కాజీపేట కే. రాజు, డీ సి సీ ప్రెసిడెంట్ కూడా ఛైర్మెన్ ఇనుగల వెంకట్రామిరెడ్డి, అడిషనల్ కలెక్టర్ హన్మకొండ కె. రవి తదితరులు దర్శించారని ఛైర్మెన్ తెలిపారు అలాగే ప్రజల శాంతి భద్రతలను మడికొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్ వారి సిబ్బంది సేవలు అందించారని ఆయన తెలిపారు.

# వేముల మండలంలో 'మార్మోగిన శివనామ స్వరం'







## మహాశివరాత్రి సందర్భంగా ఆలయాల్లో భక్తుల రద్దీ..

## మోపూరి భైరవేశ్వర స్వామి దేవస్థానంలో విశిష్ట పూజలు

**వేముల ఫిబ్రవరి 15(పిసిడబ్ల్యూ న్యూస్):** ఆదివారం మహాశివరాత్రి సందర్భంగా "వేముల మండలమంతా శివనామ స్వరాలతో మార్మోగింది" .తెల్లవారుజామున నుంచే భక్తులు శివాలయాలకు తరలివచ్చి పరమశివునికి అభిషేకాలు,ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. రాత్రంతా జాగరణ,భజనలు, శివతాండవ స్తోత్రాల పఠనాలతో మండల వ్యాప్తంగా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.నల్లచెరువు పల్లె సమీపంలో మోహనాచలం పర్వతంపై వెలసిన "మోపూరి భైరవేశ్వర స్వామి దేవస్థానం వద్ద భక్తుల రద్దీ ప్రత్యేకంగా కనిపించింది" .శతాబ్దాల చరిత్రను మోస్తున్న ఈ క్షేత్రంలో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, పంచామృతాభిషేకం, బిల్వార్చనలు,ప్రత్యేక అలంకరణలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. రాత్రి లింగోద్భవ కాలంలో జరిగిన ప్రత్యేక పూజల్లో మహిళలు,యువకులు,వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ క్షేత్రానికి ఉన్న పౌరాణిక విశిష్టత భక్తుల విశ్వాసాన్ని మరింత బలపరుస్తోంది. భస్మాసురుడిని మహావిష్ణువు మోహిని అవతారంలో సంహరించిన ప్రదేశంగా ఈ పర్వతానికి "మోహనాచలం" అనే పేరు వచ్చినట్లు స్థలపురాణం చెబుతోంది. మహావిష్ణువు మోహిని రూపం,పరమేశ్వరుని తేజస్సుల సమ్మిళిత స్వరూపమే భైరవేశ్వరుడని భక్తుల నమ్మకం. దేవాలయ ముఖమండపంలో ఉన్న శకం 1265 (క్రీ.శ. 1343) నాటి శాసనం ఈ క్షేత్ర ప్రాచీనతకు సాక్ష్యంగా నిలుస్తోంది. ఇక్కడి "మోకాలి పూజ" ప్రత్యేకత విశేషం. భైరవుని అనంత విస్తారాన్ని అక్క పప్పూరమ్మ ఆపిన గాథ ఆధారంగా,మొదటి పూజ మోకాలికి జరపడం ఆనవాయితీగా కొనసాగుతోంది. కొండ దిగువన ఉన్న అక్క పప్పూరమ్మ ఆలయాన్ని ముందుగా దర్శించుకుని,ఆపై భైరవేశ్వర స్వామిని దర్శించుకోవడం భక్తుల సంప్రదాయంగా మారింది. ఈ విశిష్టతలు,మహిమలు ఉండడం వల్ల మోపూరి భైరవేశ్వరునికి భక్తులు మొక్కుకున్న మొక్కులు తీర్చుకునేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కొందరు రుద్రాభిషేకాలు నిర్వహించగా,మరికొందరు అన్నదాన కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందిస్తుంటారు. అంతేకాకుండా కుటుంబ సమేతంగా వచ్చి ప్రత్యేక పూజలు చేయించడం గమనార్హం. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పోలీస్ శాఖ కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయగా...వైద్య సిబ్బంది ప్రత్యేక మెడికల్ క్యాంపు నిర్వహించి అత్యవసర సేవలు అందుబాటులో ఉంచారు. అలాగే ఆలయ కమిటీ సభ్యులు మరియు కార్యనిర్వహులు భక్తులకు ఎలాంటి లోటుపాట్లు కలగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నారు. మొత్తం మీద మహాశివరాత్రి నాడు మోపూరి భైరవేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి వేడుకలు భక్తి,చరిత్ర,సంప్రదాయాల సమ్మేళనంగా వైభవంగా కొనసాగాయి.

# ఘనంగా తోట రామారావు మనవడి పుట్టినరోజు వేడుకలు

● హాజరై ఆశీర్వదించిన బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర





**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మం నగరానికి చెందిన బీఆర్ఎస్ ప్రముఖ నాయకుడు, మాజీ కార్పొరేటర్ తోట రామారావు, కార్పొరేటర్ గోవిందమ్మ మనవడు పార్థ్ ఆద్యంత్ మొదటి పుట్టినరోజు వేడుకలు ఆదివారం రాత్రి ఘనంగా జరిగాయి. ఖమ్మం నాయుడుపేటలో ఉన్న టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాలులో జరిగిన ఈ వేడుకలకు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన సన్నిహితులతో కలిసి హాజరై అక్షింతలు వేసి చిన్నారి ఆద్యంత్ తో పాటు ఆయన తల్లిదండ్రులు తోట రమేష్ కుమార్, లక్ష్మీభార్గవిలను ఆశీర్వదించారు. ఎంపీ రవిచంద్ర, బీఆర్ఎస్ నాయకులు శీలంశెట్టి వీరభద్రం, బచ్చు విజయ్ కుమార్, కిరణ్, సీనియర్ జర్నలిస్టులు ఆకుతోట ఆదినారాయణ, లింగయ్య, శ్రీనివాస్, రజనీకాంత్, తోట రమేష్ సన్నిహితులు పాల్వంచ రాజేష్, గౌరిశెట్టి వినోద్,నానబాల హరీష్ తదితరులు చిన్నారికి తమ ఆశీస్సులు అందజేశారు, రామారావు–గోవిందమ్మలకు శుభాకాంక్షలు తెలిపారు.

# జిల్లా కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ



## మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

## జిల్లా,డివిజన్,మండల కేంద్రాలలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ

**కడప ఫిబ్రవరి 15(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ నెల 16వ తేదీన జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు ప్రజలు వినియోగించు కోవాలని డి ఆర్ ఓ విశ్వేశ్వర నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా,లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జీవో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 16 వ తేదీన సోమవారం కలెక్టరేట్ లోని సభా భవన్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్ లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని,ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లాఅధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకుసంబంధించి అర్జీలను అంద జేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు,ఎండార్స్మెంట్ ను వాట్సఅప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలుపిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ " అర్జీల స్వీకరణ కార్య క్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చునన్నారు డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమండయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 9.30 నుండి 10 గంటల వరకు జరుగుతుందన్నారు. ప్రజలు 08562-244437 ల్యాండ్ లైన్ నెంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునన్నారుప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఆర్వో ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# సాహిత్య సంగ్రామంలో కట్టెకోలకు సత్కారం

● పలువురు సాహితీ ప్రముఖుల అభినందనలు



**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** రామదాసు సాహితీ కళా సేవాసంస్థ ఆధ్వర్యంలో హైదరాబాదులోని కూకట్ పల్లిలో నిర్వహించిన సాహిత్య సంగ్రామంలో ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ కవి, సీనియర్ జర్నలిస్ట్ కట్టెకోల చిన నరసయ్యను ఆదివారం మెమెంటుతో శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. సేవా సంస్థ ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. సంగ్రామం వేదికలో పదిమంది కవుల నుండి పది అంశాలను తీసుకున్నారు. ఆ పది అంశాలను లాటరీ తీసి సత్యం, శివం, సుందరం అనే అంశంపై అర్ధగంట సమయంలో కవుల చేత, కవయిత్రుల చేత కవితలను రాయించారు. అనంతరం సాహిత్య సంగ్రామంలో కవులు చేత కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ కవి సమ్మేళనం కట్టెకోల మానవత్వం ఆవిష్కరించు శీర్షిక రాసిన కవితను ఆలపించారు. అనంతరం జరిగిన సభలో పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం విశ్రాంత రిజిస్ట్రార్ ఆచార్య టి. గౌరీ శంకర్, రామదాసు సాహితీ కళా సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రామదూత కోటేశ్వరరావు, ప్రముఖ కవులు విశ్లేషకులు రామకృష్ణ చంద్రమౌళి, గంటా మనోహర్ రెడ్డి, కుసుమ ధర్మన్న కళా పీఠ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ రాధా కుసుమ, బీమా శ్రీనివాసరావులు నరసయ్యను మెమెంటోతో శాలువా కప్పి ఘనంగా సత్కరించి అభినందించారు.

# కన్నుల పండుగగా శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివపార్వతుల కళ్యాణం

● కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మంత్రి సీతక్క




**ములుగు జిల్లా, ఫిబ్రవరి 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఆదివారం వెంకటాపూర్ మండలం పాలంపేట ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన కాకతీయుల అద్భుత శిల్ప సౌందర్యం కలిగిన రామప్ప శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం లో శివపార్వతుల కళ్యాణం కన్నుల పండుగ అంగరంగ వైభవంగా జరిగింది. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క రామప్ప దేవాలయం శ్రీ రామలింగేశ్వర స్వామివారిని దర్శించుకుని పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు మంత్రి అనసూయ సీతక్కకు తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం మంత్రి శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. రామప్ప ఆలయ ప్రాంగణంలో జాగరణ భక్తులకోసం ఏర్పాటుచేసిన శాతరాజు నవ్యజా పేరిణి బృందం విద్యారణ్య ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల 12 మంది విద్యార్థుల నృత్య కలప్రదర్శన , ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆలయ ఈవో, రామప్ప ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక పండుగలు: ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**గంగాధర ఫిబ్రవరి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోమహాశివరాత్రి పర్వదినం సందర్భంగా గంగాధర మండలం కొండన్నపల్లి సహస్ర లింగేశ్వర ఆలయంలో నిర్వహించిన మహాశివరాత్రి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే. సంస్కృతి సాంప్రదాయాలకు ప్రత్యేకగా పండుగలు నిలుస్తాయని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా గంగాధర మండలం కొండన్నపల్లి సహస్ర లింగేశ్వర ఆలయంలో నిర్వహించిన మహాశివరాత్రి వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. సందర్భంగా ఆలయ పురోహితులు, నిర్వాహకులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యేను సన్మానించి, ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాశివుని ఆశీర్వాదంతో చొప్పదండి నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. మహాశివరాత్రి పర్వదినాన్ని నియోజకవర్గ ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్,సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు ముద్దం నగేష్, మాజీ సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తీర్మల్ రావు, సర్పంచులు రెండ్ల శ్రీనివాస్, కాడరి హారిక కనుకయ్య, వేముల భాస్కర్,పడాల భాగ్యలక్ష్మి రాజన్న ,రామిడి రాజిరెడ్డి, సాగి అజయ్ రావు,తూం రాజు, వేముల అంజి,చందు ,మేర్జ కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.






## నాకు వర్షం సినిమాలాగే అనిపిస్తుంది

ప్రస్తుతం చిన్న సినిమాలు థియేటర్లలలో సందడి చేస్తున్న సంగతి తెలిసిందే. ఇక వాలెంటైన్స్ వీక్ సందర్భంగా ఈ వారం మొత్తం చిన్న చిత్రాల హవా నడుస్తోంది. ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలై ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ఇప్పుడు అలాంటి ఓ చిన్న సినిమా గురించి పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ఆసక్తికర పోస్ట్ చేశారు. తనకు వర్షం సినిమా ఎలాగో.. అలాగే యంగ్ హీరోకు ఈ సినిమా అలాగే అంటూ రాసుకొచ్చారు. అసలు విషయానికి వస్తే.. యంగ్ హీరో సంతోష్ శోభన్ ప్రధాన పాత్రలో నటించిన లేటెస్ట్ మూవీ కపుల్ ఫ్రెండ్లీ. దాదాపు రెండేళ్ల విరామం తర్వాత ఈ హీరో నటించిన ఈ సినిమా వాలెంటైన్స్ డే సందర్భంగా ఫిబ్రవరి 14న రిలీజ్ అయ్యింది. ఈ సినిమాకు యూత్ నుంచి మంచి రెస్పాన్స్ వస్తుంది. జీవితంలో ఎలాంటి ఆశలు లేని ఓ కుర్రాడి జీవితంలోకి ఓ అమ్మాయి రావడం.. ఆ అమ్మాయితో ఒకే ఇంట్లో గడపాల్సి రావడం.. తర్వాత ఇద్దరి జీవితాల్లోకి ఎలాంటి పరిస్థితులు వచ్చాయి అనేది సినిమా.తాజాగా ఈ మూవీపై ప్రశంసలు కురిపించారు పాన్ ఇండియా స్టార్ ప్రభాస్. "ఇదొక లవ్లీ, బ్యూటీఫుల్ ఫిలిం. కపుల్ ఫ్రెండ్లీ సినిమాను చాలా ఎంజాయ్ చేశాను. సంతోష్, మానస వారణాసి జోడి వండర్ ఫుల్ గా ఉంది. అశ్విన్ ఎంతో ప్రతిభావంతంగా సినిమాను తెరకెక్కించాడు. ఇలాంటి కథలను వెండితెరపైకి తీసుకువచ్చినందుకు అజయ్, యువీ క్రియేషన్స్ టీమ్ మొత్తానికి అభినందనలు. నాకు వర్షం సినిమా ఎలాగో.. మై డియర్ సంతోష్ శోభన్ కు కపుల్ ఫ్రెండ్లీ అలా అవుతుంది" అంటూ రాసుకొచ్చారు ప్రభాస్. ఇప్పుడు డార్లింగ్ చేసిన ఈ పోస్ట్ ఈ చిత్రానికి బూస్టప్ లా పనిచేస్తుంది.సంతోష్ శోభన్ ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమాకు అశ్విన్ చంద్రశేఖర్ దర్శకత్వం వహించారు. యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ తెలుగు, తమిళ భాషలలో నిర్మించిన ఈ చిత్రానికి ఆదిత్య రవీంద్రన్ సంగీతం అందించారు. ఇందులో మానస వారణాసి కథానాయికగా నటించింది. ఈ చిత్రాన్ని ధీరజ్ మొగిలినేని రిలీజ్ చేశారు.



## లిజార్డ్ టెక్స్చర్ లెదర్ జాకెట్‌లో సల్మాన్ ఖాన్ లుక్ అదుర్స్

ఆ ఒక్క జాకెట్ ధరతో మన దేశంలో ఒక లగ్జరీ ఎస్‌యూవీ (కాఖం) కారును కొనేయవచ్చు. కేవలం బ్రాండ్ పేరు కోసమే కాకుండా, దాని తయారీలో వాడిన మెటీరియల్, దాని డిజైన్ ఇప్పుడు ఫ్యాషన్ వరల్డ్ లో చర్చనీయాంశంగా మారాయి. బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్ ధరించిన ఆ అల్ట్రా-లగ్జరీ జాకెట్ విశేషాలేంటో చూద్దాం.కారు కంటే ఖరీదైన జాకెట్..ఇటీవల జరిగిన వెరైటీ మ్యాగజైన్ లాంచ్ ఈవెంట్ లో సల్మాన్ ఖాన్ తన లుక్ తో అందరినీ ఆశ్చర్యపరిచారు. ఆయన ధరించిన 'బ్రియోని' ఎంబాస్డ్ లెదర్ జాకెట్ ధర సుమారు రూ.62,30,100 రూపాయలు. అంటే అక్షరాలా అరకోటి కంటే ఎక్కువే! భారతదేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన టయోటా ఫార్చ్యూనర్ టాప్ మోడల్ ధర కంటే ఈ జాకెట్ ఖరీదు ఎక్కువ కావడంతో నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. "ఒక మనిషి ఫార్చ్యూనర్ కారును ఒంటిపై వేసుకుని తిరుగుతున్నాడు" అంటూ ఫ్యాన్స్ కామెంట్లతో రచ్చ చేస్తున్నారు.బ్రియోని బ్రాండ్ ప్రత్యేకత..ఇటలీకి చెందిన బ్రియోని అనేది ప్రపంచంలోని టాప్ లగ్జరీ బ్రాండ్లలో ఒకటి. సాధారణంగా హాలీవుడ్ స్టార్స్, వివిధ దేశాల అధ్యక్షులు ఈ బ్రాండ్ వస్తువులను ధరిస్తుంటారు. ఇది 'క్వైట్ లగ్జరీ' అనే కాన్సెప్ట్ మీద నడుస్తుంది. అంటే దీని మీద పెద్ద పెద్ద లోగోలు కనిపించవు కానీ, దీని నాణ్యత, తయారీ విధానం చూస్తేనే అది ఎంతటి ఖరీదైనదో అర్థమవుతుంది. సల్మాన్ ఖాన్ ధరించిన ఈ జాకెట్ ప్రీమియం కాఫ్ లెదర్ తో తయారైంది. ఈ జాకెట్ పై ఉన్న లిజార్డ్-స్కిన్ ఎంబాస్డ్ (పెద్ద బల్లి లేదా క్రొకడైల్ టెక్స్చర్ లాంటి) ఫినిష్ దీనికి ఒక రాయల్ లుక్ ఇచ్చింది. చాలా దృఢంగా, మగతనాన్ని ఉట్టిపడేలా చేసే ఈ డిజైన్ కు గోల్డ్ జిప్స్ మరియు బటన్స్ అదనపు ఆకర్షణగా నిలిచాయి. సాధారణంగా సల్మాన్ ఖాన్ డార్క్ కలర్స్ ను ఎక్కువగా ఇష్టపడతారు. ఈ నలుపు రంగు లెదర్ జాకెట్ ఆయన పర్సనాలిటీకి పర్ఫెక్ట్ గా సెట్ అయ్యింది.'బాప్ ఆఫ్ బాలీవుడ్ స్టైల్'..సల్మాన్ ఖాన్ లేటెస్ట్ ఫోటోలు వైరల్ కావడంతో ఇంటర్నెట్ లో ఆయన స్వాగ్ పై చర్చ మొదలైంది. "స్టైల్ లో ఆయనకు ఆయనే సాటి.. బాప్ ఆఫ్ బాలీవుడ్ స్టైల్" అంటూ నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. కేవలం సినిమా ప్రమోషన్ల కోసమే కాకుండా, పర్సనల్ లైఫ్ లో కూడా సల్మాన్ ఇంతటి ఖరీదైన వస్తువులను వాడటం ఆయన హోదాను తెలియజేస్తోంది. గతంలోనూ సల్మాన్ ఖాన్ వాడిన వాచీలు కోట్ల రూపాయల ధర పలికాయి.ఇప్పుడు ఈ రూ.62 లక్షల జాకెట్ ఆ లిస్టులో చేరిపోయింది. గానే ఉంటుంది. ఒకప్పుడు కేవలం ఫిట్‌నెస్ తో ట్రెండ్ సెట్ చేసిన భాయ్.. ఇప్పుడు తన అల్ట్రా-లగ్జరీ ఫ్యాషన్ తో యువతను ఆకట్టుకుంటున్నారు. రూ.62 లక్షల విలువైన జాకెట్ ధరించి ఆయన ఇచ్చిన ఫోజులు చూస్తుంటే.. బాలీవుడ్ సుల్తాన్ రేంజ్ ఏంటో మరోసారి స్పష్టమైంది. వస్తువు ఏదైనా అది సల్మాన్ ఖాన్ వేసుకుంటే వచ్చే ఆ కిక్కే వేరు అంటున్నారు అభిమానులు.

## ఒక్క మూవీతో రూ.200 కోట్లు కొల్లగొట్టిన హీరోయిన్.



సినీరంగంలో సంవత్సరాలుగా కొనసాగుతున్నప్పటికీ ఆశించిన స్థాయిలో గుర్తింపు రాని తారలు చాలా మంది ఉన్నారు. అలాగే హిట్స్ అందుకున్నప్పటికీ అవకాశాలు రాని హీరోయిన్స్ చాలా మంది ఉన్నారు. ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న బ్యూటీ సైతం తెలుగులో ఫేమస్. ఇటీవలే రూ.200 కోట్లు కొల్లగొట్టింది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసుకుందామా.తెలుగులో ఆమె చేసిన సినిమాలన్నీ అట్టర్ ఫ్లాప్ అయ్యాయి. అయినప్పటికీ ఆశలు మాత్రం వదలుకోలేదు. చాలా కాలం తర్వాత ఇటీవలే బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఆమె నటించిన సినిమా ఏకంగా రూ.200 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. ఇంతకీ ఆమె ఎవరంటే.. తెలుగులో ఆమె చేసిన సినిమాలన్నీ అట్టర్ ఫ్లాప్ అయ్యాయి. అయినప్పటికీ ఆశలు మాత్రం వదలుకోలేదు. చాలా కాలం తర్వాత ఇటీవలే బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఆమె నటించిన సినిమా ఏకంగా రూ.200 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. ఇంతకీ ఆమె ఎవరంటే..టాలీవుడ్ ఇండస్ట్రీలో మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ కేరళ కుట్టి. కానీ ఇప్పటివరకు తెలుగులో సరైన హిట్టు మాత్రం అందుకోలేదు. ఆమె మరెవరో కాదండి. హీరోయిన్ కళ్యాణి ప్రియదర్శన్. అక్కినేని అఖిల్ హీరోగా నటించిన హలో సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది ఈ ముద్దుగుమ్మ. టాలీవుడ్ ఇండస్ట్రీలో మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ కేరళ కుట్టి. కానీ ఇప్పటివరకు తెలుగులో సరైన హిట్టు మాత్రం అందుకోలేదు. ఆమె మరెవరో కాదండి. హీరోయిన్ కళ్యాణి ప్రియదర్శన్. అక్కినేని అఖిల్ హీరోగా నటించిన హలో సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది ఈ ముద్దుగుమ్మ.ఈ సినిమా నిరాశ పరిచినప్పటికీ తన అందం, అభినయంతో ఆకట్టుకుంది. ఆ తర్వాత తెలుగులో ఆమె చేసిన సినిమాలు అంతగా మెప్పించలేకపోయాయి. ఇక ఇటీవల కొత్త లోక సినిమాతో ఈ ముద్దుగుమ్మ భారీ విజయాన్ని అందుకుంది. ఈ సినిమా నిరాశ పరిచినప్పటికీ తన అందం, అభినయంతో ఆకట్టుకుంది. ఆ తర్వాత తెలుగులో ఆమె చేసిన సినిమాలు అంతగా మెప్పించలేకపోయాయి. ఇక ఇటీవల కొత్త లోక సినిమాతో ఈ ముద్దుగుమ్మ భారీ విజయాన్ని అందుకుంది.డిఫరెంట్ కథతో వచ్చిన ఈ సినిమా రూ.100 కోట్లకు పైగానే వసూలు చేసింది. ఒక్క సినిమాతోనే అటు మలయాళం, ఇటు తెలుగులో విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది. ఇప్పుడు ఈ అమ్మడు తెలుగులో అవకాశం కోసం వెయిట్ చేస్తుంది. డిఫరెంట్ కథతో వచ్చిన ఈ సినిమా రూ.100 కోట్లకు పైగానే వసూలు చేసింది. ఒక్క సినిమాతోనే అటు మలయాళం, ఇటు తెలుగులో విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది. ఇప్పుడు ఈ అమ్మడు తెలుగులో అవకాశం కోసం వెయిట్ చేస్తుంది.ఇదిలా ఉంటే.. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే కళ్యాణి.. తాజాగా బ్లాక్ డ్రెస్ లో స్టన్నింగ్ స్టిల్స్ షేర్ చేసింది. గ్లామరస్ ఫోజులతో మతిపోగొట్టే అందాలతో కట్టిపడేస్తుంది. ఇప్పుడు ఈ అమ్మడు షేర్ చేసిన లేటెస్ట్ ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి. ఇదిలా ఉంటే.. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే కళ్యాణి.. తాజాగా బ్లాక్ డ్రెస్ లో స్టన్నింగ్ స్టిల్స్ షేర్ చేసింది. గ్లామరస్ ఫోజులతో మతిపోగొట్టే అందాలతో కట్టిపడేస్తుంది. ఇప్పుడు ఈ అమ్మడు షేర్ చేసిన లేటెస్ట్ ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి.

## ఎన్నాళ్లకెన్నాళ్లకు.. ఒక్క సినిమాతోనే సెన్సేషన్

సాధారణంగా సినీ ప్రపంచంలో సరైన గుర్తింపు రావడం అంత సులభం కాదు. తక్కువ సమయంలోనే



ఓవర్ నైట్ స్టార్ డమ్ తెచ్చుకుని.. తర్వాత అదే క్రేజ్ కొనసాగించిన తారలు చాలా తక్కువ మంది. కానీ కొందరు హీరోయిన్స్ మాత్రం రాత్రికి రాత్రే సెన్సేషన్ అయిపోతుందటారు. ఆ తర్వాత మాత్రం ఇండస్ట్రీలోనే కనిపించకుండా పోతారు.పైన ఫోటోలో కనిపిస్తున్న అమ్మడును గుర్తుపట్టారా.. ? తెలుగులో ఒక్క సినిమాతోనే ఓవర్ నైట్ స్టార్ అయిపోయింది. గ్లామర్ సెన్సేషన్ బ్యూటీగా మారిన ఈ ముద్దుగుమ్మ.. ఆ తర్వాత అవకాశాలు రాకపోవడంతో ఇండస్ట్రీలో సైలెంట్ అయ్యింది. పైన ఫోటోలో కనిపిస్తున్న అమ్మడును గుర్తుపట్టారా.. ? తెలుగులో ఒక్క సినిమాతోనే ఓవర్ నైట్ స్టార్ అయిపోయింది. గ్లామర్ సెన్సేషన్ బ్యూటీగా మారిన ఈ ముద్దుగుమ్మ.. ఆ తర్వాత అవకాశాలు రాకపోవడంతో ఇండస్ట్రీలో సైలెంట్ అయ్యింది.అలాగే అటు సోషల్ మీడియాలోనూ అంతగా యాక్టివ్ గా ఉండడం లేదు. కానీ ఇప్పుడు వాలెంటైన్స్ డే సందర్భంగా చేతిలో గులాబీలతో ఫోటోలకు ఫోజిలిచ్చింది. ఇంతకీ ఈ ముద్దుగుమ్మ ఎవరా అని ఆలోచిస్తున్నారా.. ? తనే హీరోయిన్ నేహా శెట్టి. అలాగే అటు సోషల్ మీడియాలోనూ అంతగా యాక్టివ్ గా ఉండడం లేదు. కానీ ఇప్పుడు వాలెంటైన్స్ డే సందర్భంగా చేతిలో గులాబీలతో ఫోటోలకు ఫోజిలిచ్చింది. ఇంతకీ ఈ ముద్దుగుమ్మ ఎవరా అని ఆలోచిస్తున్నారా.. ? తనే హీరోయిన్ నేహా శెట్టి.మెహబూబా సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఆ సినిమా ఆశించిన స్థాయిలో ఆకట్టుకోకపోయినా.. అందం, అభినయంతో అందరి దృష్టిని ఆకర్షించింది. ఆ తర్వాత పలు చిత్రాల్లో నటించింది. కానీ ఆమెకు బ్రేక్ ఇచ్చిన సినిమా మాత్రం డీజే టిల్లు. మెహబూబా సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఆ సినిమా ఆశించిన స్థాయిలో ఆకట్టుకోకపోయినా.. అందం, అభినయంతో అందరి దృష్టిని ఆకర్షించింది. ఆ తర్వాత పలు చిత్రాల్లో నటించింది. కానీ ఆమెకు బ్రేక్ ఇచ్చిన సినిమా మాత్రం డీజే టిల్లు.న్నలగడ్డతో చేసిన ఈ మూవీ బ్లాక్ బస్టర్ హిట్టైంది. ఈ మూవీతోనే తెలుగులో ఓవర్ నైట్ స్టార్ అయిపోయింది. ఇందులో లుక్స్ తోపాటు గ్లామర్ బ్యూటీగానూ కట్టిపడేసింది. ఆ తర్వాత తెలుగులో వరుస అవకాశాలు వస్తాయని అంతా భావించారు. సిద్ధు జొన్నలగడ్డతో చేసిన ఈ మూవీ బ్లాక్ బస్టర్ హిట్టైంది. ఈ మూవీతోనే తెలుగులో ఓవర్ నైట్ స్టార్ అయిపోయింది. ఇందులో లుక్స్ తోపాటు గ్లామర్ బ్యూటీగానూ కట్టిపడేసింది. ఆ తర్వాత తెలుగులో వరుస అవకాశాలు వస్తాయని అంతా భావించారు. కానీ అలా జరగలేదు. చాలా కాలంగా సరైన బ్రేక్ కోసం చూస్తున్న నేహా.. ఇటీవల పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన ఓజీ చిత్రంలో స్పెషల్ సాంగ్ చేసింది. కానీ థియేటర్లలో మాత్రం ఈ బ్యూటీ స్పెషల్ సాంగ్ తొలగించి చివరకు యూట్యూబ్ లో రిలీజ్ చేసింది చిత్రయూనిట్. కానీ అలా జరగలేదు. చాలా కాలంగా సరైన బ్రేక్ కోసం చూస్తున్న నేహా.. ఇటీవల పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన ఓజీ చిత్రంలో స్పెషల్ సాంగ్ చేసింది. కానీ థియేటర్లలో మాత్రం ఈ బ్యూటీ స్పెషల్ సాంగ్ తొలగించి చివరకు యూట్యూబ్ లో రిలీజ్ చేసింది చిత్రయూనిట్.

## ఆ సినిమాకు వెళ్లి ఇంటర్వెల్ కే దండం పెట్టి వచ్చేసా...

దర్శకుడు ఎస్.వి. కృష్ణారెడ్డి గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇప్పటివరకు ఎన్నో సూపర్ హిట్ చిత్రాలతో తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. కానీ చాలా కాలంగా ఆయన సినిమాలకు దూరంగా ఉంటున్న సంగతి తెలిసిందే. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో సినిమాపై తన విశిష్టమైన ఆలోచనలను, ప్రస్తుతం సినీ పరిశ్రమలో ఉన్న పోకడలపై ఆసక్తికర కామెంట్స్ చేశారు. కృష్ణారెడ్డి క్లెన్సెడ్ ఫిల్మ్స్ అనే తన నూతన బ్యానర్‌ను పరిచయం చేసినట్లు తెలిపారు. దీని అర్థం శుద్ధి చేయబడిన చిత్రాలు అని అన్నారు. గతంలో మనీషా ఫిల్మ్స్ పేరుతో సినిమాలు నిర్మించిన ఆయన, ఇప్పుడు కేవలం క్లీన్, కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రాలనే నిర్మిస్తానని స్పష్టం చేశారు. నేటి సినిమాల్లో సర్వసాధారణమైన అశ్లీలత, డబుల్ మీనింగ్ డైలాగ్‌లు, యు/ఎ సర్టిఫికేట్ పొందిన చిత్రాల్లో సైతం అభ్యంతరకర సన్నివేశాలు ఉండటంపై ఆయన తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు.ఒక ఫిల్మ్‌మేకర్‌గా, ఆయన సినిమాను చూసే విధానం ఇతరులకంటే భిన్నంగా ఉంటుందని వివరించారు. తన సినిమాల్లో అబ్సర్డిటీ (అసంబద్ధత) లేదా డబుల్ మీనింగ్ డైలాగ్‌లు ఉండవని ఆయన స్పష్టం చేశారు. నటీమణుల దుస్తుల విషయంలో కూడా చాలా జాగ్రత్తగా ఉంటానని, అనుకోకుండా పైట చెంగు తొలగినా, నేరుగా ఆర్టిస్టుకు చెప్పకుండా కో-డైరెక్టర్ లేదా అసిస్టెంట్ డైరెక్టర్ ద్వారా సరిచేయిస్తానని తెలిపారు. ఇలాంటి క్లీన్ సినిమా దృక్పథంతోనే తాను కొనసాగుతానని కృష్ణారెడ్డి చెప్పారు.



## చనిపోయే 6 రోజుల ముందు ఉదయ్ కిరణ్ ఫోన్‌లో మాట్లాడాడు



దర్శకుడు వి.ఎన్.ఆదిత్య గతంలో ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో దివంగత నటుడు ఉదయ్ కిరణ్‌తో తనకున్న రిలేషన్‌ను, అతడితో మాట్లాడిన చివరి మాటలు, శ్రీరామ్ సినిమాకు సంబంధించిన కొన్ని ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. శ్రీరామ్ చిత్రం విషయంలో రావాల్సినంత విజయం దక్కలేదని ఆదిత్య అభిప్రాయపడ్డారు. మనసంతా నువ్వే సినిమా విజయం తర్వాత ఉదయ్ కిరణ్‌కు వచ్చిన క్రేజ్ కారణంగా శ్రీరామ్ వంటి యాక్షన్ చిత్రానికి అంచనాలు వేరేలా ఉంటాయని ముందుగానే పోస్టర్ల విషయంలో తాను సూచించానని తెలిపారు. అయితే, మొహబ్బతే తరహా పోస్టర్లను విడుదల చేయడం, సినిమా యాక్షన్ జానర్‌కు విరుద్ధంగా ఉండటం తనను నిరాశపరిచిందని చెప్పారు.శ్రీరామ్ నిర్మాత బూరుగుపల్లి శివరామకృష్ణ విడుదలకు ముందే టేబుల్ ప్రాఫిట్స్ పొందడం వల్ల సినిమా పబ్లిసిటీపై ఆసక్తి చూపించలేదని ఆదిత్య వివరించారు. అటు మనసంతా నువ్వే నిర్మాత ఎం.ఎస్.రాజు సినిమా విజయం కోసం ఎంతో కృషి చేశారని గుర్తు చేసుకున్నారు. ప్రమోషన్ల కోసం ఖర్చు చేస్తే లాభాలు తగ్గుతాయని నిర్మాత అనడంతో, తాను, ఉదయ్ కిరణ్ కలిసి ప్రచారం చేద్దామన్నా కూడా ఫలితం లేకపోయిందని ఆదిత్య పేర్కొన్నారు. ఇది సినిమా విజయానికి అడ్డంకిగా మారిందని ఆయన అభిప్రాయపడ్డారు.ఉదయ్ కిరణ్ ఆత్మహత్యపై తనకు బాధ కంటే కోపమే ఎక్కువని ఆయన స్పష్టం చేశారు. ఆత్మహత్య అనేది బలహీనమైన చర్య అని, ఎంత దీనమైన స్థితిలో ఉన్నా జీవితం కంటే ఏదీ గొప్పది కాదని ఆయన చెప్పారు.